
'జాతికి జల సౌభాగ్యం కల్పించిన రోజే
నాకు అసలైన పండుగ రోజు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 10+8 వెల: ₹ 5.50

సంపుటి: 18
సంచిక: 103

శుక్రవారం 4-7-2025

SIMULTANEOUSLY PRINTED AT WARANGAL | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

సాక్షి ఫ్యామిలీ
వరంగల్
శుక్రవారం ॥ 4-7-2025

● ఆర్ట్ అండ్ కల్చర్

అమెరికాలో అందెల సవ్వడి



మన కళలు మనతో ఉంటే ఏ దేశంలో ఉన్నా...మన దేశం మనలో ఉన్నట్లే! ఆ భావనతో కూచిపూడికి దగ్గరైంది నేహా. మన ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటన నేపథ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేహ నృత్య ప్రదర్శన ఇచ్చింది. అమెరికాలో పుట్టి పెరిగినప్పటికీ నేహా రెడ్డి ఆళ్లకు భారతీయ నృత్యకళలపై మంచి అవగాహన ఉంది. చిన్న వయసులోనే కూచిపూడి నృత్యకారిణిగా 'శభాష్' అనిపించుకుంది. తల్లిదండ్రులు శివరామిరెడ్డి, నాగమల్లేశ్వరిల చొరవ, ప్రోత్సాహంతో వర్జీనియాలోని 'కళామండపం' నృత్య పాఠశాలలో గురువు మృణాళిని సదానంద దగ్గర కూచిపూడి నేర్చుకుంది నేహ. రేపు శనివారం మరోసారి తన నృత్యప్రదర్శనతో ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి రెడీ అయింది. నృత్యంలోనే కాదు చదువులోనూ రాణిస్తున్న నేహాకు డాక్టర్ కావాలనేది లక్ష్యం. నృత్య కళలో మరింతగా రాణించాలని, డాక్టర్ కావాలనే తన కలను నెరవేర్చుకోవాలని ఆశిద్దాం.

● టెక్ టాక్

కాన్వా కొత్త ఫీచర్... క్రియేట్ ఏ వీడియో క్లిప్



డిజైన్ సాఫ్ట్‌వేర్ కంపెనీ 'కాన్వా' 'క్రియేట్ ఏ వీడియో క్లిప్' అనే ఏఐ ఫీచర్ గురించి ప్రకటించింది. ఈ ఫీచర్ ద్వారా ఎనిమిది సెకన్ల వీడియో క్లిప్‌ను సౌండ్‌తో క్రియేట్ చేయవచ్చు. ఈ వీడియో పవర్డ్ ఫీచర్‌తో పిచ్ డెక్ ఓపెనర్, సోషల్ మీడియా పోస్ట్‌ను ఏఐ–జెనరేటెడ్ వీడియో టీజర్‌గా మారుస్తుంది. అయితే యూజర్‌లకు నెలకు అయిదు ఏఐ–జెనరేటెడ్ వీడియోలకు మాత్రమే అనుమతి ఉంది. 'అత్యాధునిక సాంకేతికతతో డైనమిక్, పాలిష్డ్, హైక్వాలిటీ విజువల్స్‌ను రియలిస్టిక్ మోషన్‌తో క్రియేట్ చేయవచ్చు' అంటుంది కంపెనీ.


ఇలా యూజ్ చేయాలి.... ● హోమ్‌పేజీ, సైడ్‌బార్ ద్వారా కాన్వా ఏఐలోకి వెళ్లాలి ● క్రియేట్ ఏ వీడియో క్లిప్–సెలెక్ట్ ● జెనరేట్ చేయాలనుకున్న వీడియో గురించి ప్రాంప్ట్ ఇవ్వాలి ● టెక్ట్స్, మ్యూజిక్ యాడ్ చేయడానికి 'బ్రాండ్ కిట్'లాంటి కాన్వా టూల్స్ ఉన్నాయి.

అవును... ఇది నిజమే!

- ఆస్ట్రేలియాలోని ఒక చెట్టు పేరు...ఇడియెట్ ఫ్రూట్ ట్రీ! దీన్ని 'గ్రీన్ డైనోసర్' అని కూడా పిలుస్తారు. ఆస్ట్రేలియాలోని పురాతన, ప్రత్యేకత కలిగిన చెట్లలో ఈ చెట్టు ఒకటి.
- బెల్జియంలోని ఫ్రాగ్ సిటీలో 'ఫ్రూట్ మ్యూజియం' ఉంది.
- 'రెయిన్ బో'లలో ఎన్నో రకాలు ఉన్నాయి. ఉదా: డబుల్ రెయిన్ బో, ట్విన్‌నెడ్ రెయిన్ బో, రిఫ్లెక్షన్ రెయిన్ బో, రెడ్ రెయిన్‌బో.
- అత్యాధునిక సాంకేతిక సాధనాలు ఉపయోగించి 3,000 సంవత్సరాల క్రితం నాటి ఈజిప్షియన్ మమ్మీ వాయిస్‌ను శాస్త్రవేత్తలు రీక్రియేట్ చేశారు.
- యాపిల్ ఫస్ట్ కంప్యూటర్–యాపిల్ 1
- 'డూ–ఇట్–యువర్‌సెల్ఫ్' కిట్‌తో యాపిల్ 1 మార్కెట్‌లో విడుదల అయింది.

● యంగ్ టాలెంట్

జీవిత కాలం నడిసంద్రంలో వేట కొనసాగిస్తూ కడుపు నింపుకునే వాడబలిజెల (బెస్తవాళ్లు) కుటుంబంలో ఒక ఆణిముత్యం మెరిసింది. ఆ ఆణిముత్యం పేరు ప్రసాద్ సూరి. కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారానికి ఎంపికైన ప్రసాద్ సూరి(25) మత్స్యకార యువతకు స్ఫూర్తిగా నిలిచాడు. రాయడం, బొమ్మలు గీయడంలో ప్రతిభ చూపుతున్న ప్రసాద్ సూరి తన సృజనాత్మక ప్రయాణం గురించి 'సాక్షి'తో చెప్పిన విషయాలు...



మత్స్యకార మణిహారం

వలస బతుకు

మాది అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలోని వాడ నర్సాపురం. యాభై ఏళ్ల క్రితం మా కుటుంబీకులు చేపల వేట వృత్తి, కుటుంబ పోషణ కోసం నాగార్జున సాగర్ కుడి కాలువ బుగ్గవాగు రిజర్వాయర్‌కు వలస వెళ్లిపోయారు. ఇప్పుడు ఆ ప్రాంతం పల్నాడు జిల్లాగా మారింది. ఆర్థికంగా బలహీనులైన మా కుటుంబానికి పొట్ట నింపుకోవడం కష్టం కావడంతో నా ఎలిమెంటరీ విద్యాభ్యాసం అక్కడక్కడా, చివరకు అమ్మగారి ఊరు రాంబిల్లి మండలం వాడ రాంబిల్లిలో పూర్తి అయింది. యలమంచిలిలో ఇంటర్ పూర్తి చేశాక జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, మహారాజా సరోజరావు యూనివర్సిటీ (బరోడా)లో ఆర్కియాలజీలో మాస్టర్స్ డిగ్రీ చేశాను.

బతుకు పోరాటం

అణగారిన వర్గంలో పుట్టాను. ఆర్థిక వెతలు, చుట్టూ మద్యం తాగే అలవాటు ఉన్నవారు, గొడవలు, చెప్పలేని సాంఘిక రుగ్మతలను దగ్గర నుంచి పరిశీలించాను. అనుభవించాను. చిన్నప్పటి నుంచే పుస్తకాలు చదవడం ప్రారంభించాను.



వందలాది పుస్తకాల పఠనం నన్ను మార్చింది, ప్రభావితం చేసింది. ఖాళీగా ఉండకుండా బొమ్మలు గీయడం,పెయింట్లు వేయడం నా హాబీగా మారింది. నా పాత్రే చిరంజీవి అనే నామకరణంతో 'మై నేమ్ ఈజ్ చిరంజీవి' అనే నవలా రాశాను. మా కుటుంబం, మా బెస్తవారి స్థితిగతులు, భాష, యాస, సవాళ్లు, అవమానాలతో అల్లుకున్న నవల మై నేమ్ ఈజ్ చిరంజీవి. తర్వాత రాసిన రెండవ నవల 'మైరావణ' ఉత్తర కోస్తా తీరంలోని మత్స్యకార జీవితాలను స్పృశిస్తూ మా ఆచార వ్యవహారాలు, వలసలు, బతుకుపోరాటం, అవమానాలను కళ్లకు కట్టినట్లు జానపద శైలిలో రాశాను. 'మై రావణ'కు కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారం ప్రకటించడం సంతోషంగా ఉంది. ఇప్పుడు మరో పుస్తకాన్ని రాస్తున్నాను. సినీ దర్శకునిగా ఎదగాలన్నది నా ఆకాంక్ష.

భవిష్యత్‌ను మార్చే చదువు

మా బెస్తవారిని వాడ బలిజెలు అనీ, వాడోళ్లు అనీ అంటారు. నేను చదువుకుంటూ, నవలలు రాస్తూనే నాన్నగారితో చేపలు పట్టడానికి వెళ్లే వాడిని. మా మత్స్యకార యువత చదువుకోవాలి. మా తల్లితండ్రులు చేపల వేట మీద దృష్టి పెట్టి పిల్లల భవిష్యత్ లక్ష్యాల గురించి ఆలోచించడం లేదు. చదువే మార్చుతుంది.

చదువే మనల్ని మార్చుకుంటుంది. విపరీతంగా చదివే అలవాటే నన్ను రచయితను చేసింది. సూరాడ ప్రసాద్‌ను ప్రసాద్ సూరిగా మార్చింది. నా పెన్ నేమ్ ప్రసాద్ సూరి.

– ఇంటర్వ్యూ: దాడి వెంకటరావు, అచ్యుతాపురం, సాక్షి

యువర్స్



● ఆన్‌లైన్ స్కూలు

గూగుల్ వారి మైక్రోలెర్నింగ్ కోర్సులు

సంవత్సరాలు చేసే కోర్సులు ఉంటాయి. నెలల కొద్దీ చేసే కోర్సులు ఉంటాయి. ఈ గూగుల్ కోర్సులు మాత్రం జస్ట్ నిమిషాల వ్యవధిలో చేసేవి...

లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్

ఎల్‌ఎల్‌ఎం అంటే ఏమిటి? ఎలా ఉపయోగపడుతుంది...మొదలైన విషయాలను తెలియజేసే కోర్సు ఇది. బేసిక్స్ తెలుసుకోవాలనుకునేవారికి, జెన్ ఏఐ యాప్స్ బిల్డ్ చేయాలనుకునేవారికి ఉపకరించే కోర్సు.

ఇమేజ్ జెనరేషన్

ఏఐ మోడల్ ఇమేజ్‌ను ఎలా జెనరేట్ చేస్తుంది? అనే ఆసక్తి మీలో ఉంటే ఈ కోర్సు మీ కోసమే. ఈ షార్ట్ కోర్సు ఏఐ ఇమేజ్ జెనరేషన్ మోడల్స్‌కు సంబంధించిన మెషిన్ లెర్నింగ్ మోడల్స్‌ను పరిచయం చేస్తుంది.

ఎన్‌కోడర్–డీకోడర్ ఆర్కిటెక్చర్

ఈ 30 నిమిషాల కోర్సు ఎన్‌కోడర్–డీకోడర్ ఆర్కిటెక్చర్‌కు సంబంధించిన సినాప్సిస్ ఇస్తుంది. సీక్వెన్స్–టు–సీక్వెన్స్ టాస్క్‌లు, మెషిన్ ట్రాన్స్‌లేషన్...మొదలైన వాటి గురించి తెలియజేస్తుంది

అటెన్షన్ మెకానిజమ్

అటెన్షన్ మెకానిజమ్ అనేది డీప్‌లెర్నింగ్‌కు సంబంధించిన టెక్నిక్. టెక్ట్స్ సమరైజేషన్, మెషిన్ ట్రాన్స్‌లేషన్, క్వశ్చన్, ఆన్సరింగ్....మొదలైన మెషిన్ లెర్నింగ్ టాస్క్‌ల పెర్ఫార్మెన్స్‌ను మెరుగుపరచడానికి ఉపకరించే 45 నిమిషాల కోర్సు ఇది.

ఇంట్రడక్షన్ టు జెనరేటివ్ ఏఐ

'జెనరేటివ్ ఏఐ'కి సంబంధించిన ప్రాథమిక విషయాలను పరిచయం చేసే మైక్రోలెర్నింగ్ కోర్సు ఇది. సంప్రదాయ ఎంఎల్ మోడల్స్ కంటే జెనరేటివ్ ఏఐ ఏ రకంగా భిన్నమైనదో తెలియజేస్తుంది. సొంతంగా జెన్ ఏఐ యాప్స్ డెవలప్ చేసుకోవడానికి ఉపకరించే గూగుల్ టూల్స్‌ను పరిచయం చేస్తుంది.

● మ్యూజిక్ వరల్డ్


● గిని

స్వరాల తోటలో...

ఇండియన్ పాప్‌లో తనదైన స్టైల్ సృష్టించుకొని దూసుకుపోతోంది పందొమ్మిది సంవత్సరాల గిని. 'ఫ్యూచర్ ఆఫ్ మ్యూజిక్'గా కూడా ప్రశంసలు అందుకుంటోంది....

తండ్రి ఉద్యోగ రీత్యా, గిని కుటుంబం ఒక ప్రాంతంలో స్థిరంగా ఉండేది కాదు. అయితే ఎక్కడికి వెళ్లినా ఆమెతో స్థిరంగా ఉన్నది మాత్రం సంగీతమే. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళుతున్నప్పుడు కుటుంబం మొత్తం కారులో వెళ్లేది. కారులో నాన్‌స్టాప్‌గా మ్యూజిక్ ప్లే అయ్యేది. భూపెన్ హజారిక నుంచి హరిహరన్ వరకు ఎంతో అద్భుతమైన గొంతులను వినే అవకాశం వచ్చేది.

కారు బ్యాక్ సీట్‌లో కూర్చున్న గిని పాట ప్లే అవుతున్నప్పుడు వారితో గొంతు కలిపేది. అలా పాటలతో పరిచయం ఏర్పడింది. ఆ తరువాత గానం ప్రాణమైపోయింది. మొదట్లో ప్రముఖ గాయకులను అనుకరించినా, ఆ తరువాత మాత్రం గానంలో తనదైన శైలిని సృష్టించుకుంది. కాలిగ్రఫీ, ఒరిగామి, గుర్రపు స్వారీ, కోడింగ్... ఏదైనా సరే, నేర్చుకోవాలనే ఆలోచన వస్తే పట్టుదలగా నేర్చుకునేది. యూట్యూబ్ వీడియోలు చూస్తూ గిటారు ప్లే చేయడం నేర్చుకుంది. పాటలు రాయడంలో, కంపోజ్ చేయడంలో తన టాలెంట్ నిరూపించుకుంది.

సాక్షి సినిమా

మిస్టర్ దహా


● ఆమిర్ ఖాన్

'కూలీ' సినిమాలో దహాగా కనిపించనున్నారు ఆమిర్ ఖాన్. రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'కూలీ'. ఈ చిత్రంలో నాగార్జున, శ్రుతీ హాసన్, సత్యరాజ్, ఉపేంద్ర తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మించిన ఈ చిత్రం ఆగస్టు 14న విడుదల కానుంది. కాగా 'కూలీ' సినిమాలో దహా అనే పాత్రలో ఆమిర్ ఖాన్ నటించినట్లుగా అధికారికంగా వెల్లడించి, ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రం క్లైమాక్స్‌లో దహా పాత్ర వస్తుందని, ఈ పాత్ర తెరపై కనిపించేది పదిహేను నిమిషాలే అయినా ఎక్కువ ప్రభావం చూపుతుందని సమాచారం. ఈ చిత్రం హిందీలో కూలీ: ది పవర్‌హౌస్' టైటిల్‌తో విడుదల కానుంది.

ఈసారి డేట్ మారదు


● 'హరిహర వీరమల్లు' పోస్టర్

''హరిహర వీరమల్లు' చరిత్రను గుర్తు చేసే సినిమా. పవన్ కల్యాణ్‌గారు నటించిన పూర్తి స్థాయి పాన్ ఇండియా యాక్షన్ చిత్రమిది. ఈ చిత్రం అద్భుతంగా రావడానికి నా కుమారుడు జ్యోతికృష్ణ ఎంతగానో శ్రమించాడు'' అని చిత్ర సమర్పకుడు, నిర్మాత ఏఎం రత్నం తెలిపారు. పవన్ కల్యాణ్ హీరోగా నటించిన చిత్రం 'హరి హర వీరమల్లు'. జ్యోతికృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నిధీ అగర్వాల్ కథానాయికగా నటించారు. ఏఎం రత్నం సమర్పణలో ఎ. దయాకర్ రావు నిర్మించారు. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ నెల 24న విడుదల కానుంది. గురువారం జరిగిన ఈ సినిమా ట్రైలర్ ఆవిష్కరణ వేడుకలో జ్యోతి కృష్ణ మాట్లాడుతూ– ''మా సినిమా గురించి కొందరు అసత్య ప్రచారాలు చేశారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా మా పని మేము చేసుకుంటూనే ఉన్నాం. ఈ సినిమాకి పునాది వేసిన క్రిష్‌గారికి ధన్యవాదాలు. ఈసారి డేట్ మారదు... ఇండస్ట్రీ రికార్డులు మారతాయి'' అని తెలిపారు. ''ఇది మా టీమ్ ఆరేళ్ల కష్టం'' అన్నారు ఎ. దయాకర్ రావు. ''ఈ సినిమాతో కచ్చితంగా బ్లాక్ బస్టర్ సాధించబోతున్నాం'' అని నిధీ అగర్వాల్ చెప్పారు.

రాముడు వర్సెస్ రావణుడు

'రామాయణ: ది ఇంట్రడక్షన్' గ్లింప్స్ విడుదల


● 'రామాయణ' పోస్టర్

''దర్శకుడిగా 'రామాయణ' సినిమా భారీ బాధ్యత మాత్రమే కాదు... గౌరవప్రదమైన అవకాశం కూడా. ఈ సినిమా మన సంస్కృతికి ఆత్మ వంటిది'' అని నితీష్ తివారీ పేర్కొన్నారు. రామాయణం ఆధారంగా నితీష్ తివారి దర్శకత్వంలో నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్న చిత్రం 'రామాయణ'. ఈ చిత్రంలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, లక్ష్మణుడుగా రవి దుబే, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, ఎనిమిదిసార్లు ఆస్కార్ అవార్డు అందుకున్న వీఎఫ్ఎక్స్ స్టూడియో డీఎన్ఈజీ సంయుక్తంగా యశ్ మాస్టర్ మైండ్ క్రియేషన్స్‌తో కలిసి 'రామాయణ'ను నిర్మిస్తున్నాయి. ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. 'రామాయణ పార్ట్ 1' 2026 దీపావళికి, 'పార్ట్ 2' 2027 దీపావళికి విడుదల కానున్నాయి. ఈ నేపథ్యంలో 'రామాయణ: ది ఇంట్రడక్షన్' గ్లింప్స్‌ను గురువారం విడుదల చేశారు. ముఖ్యంగా 'రామాయణ' సినిమాను ఐమ్యాక్స్ ఫార్మాట్ కోసం సిద్ధం చేస్తున్నారు. 'రామాయణ: ది ఇంట్రడక్షన్' వీడియోలో రణ్‌బీర్ కపూర్, యశ్ చిన్న షాట్స్‌లో కనిపించారు. ఈ సందర్భంగా ఈ చిత్రకథను చెబుతూ – ''బ్రహ్మ (సృష్టికర్త), విష్ణు (రక్షకుడు), శివుడు (లయకారుడు)... సృష్టిని కాపాడుతుంటారు. ఒక రాక్షస శిశువు ఈ సృష్టిలోనే అత్యంత భయంకరుడైన రావణుడిగా మారతాడు. అతని ఉద్దేశ్యం విష్ణువును నాశనం చేయడం. ఎందుకంటే విష్ణు ఎప్పుడూ తన జాతికి విరోధంగా ఉన్నాడని అతని నమ్మకం. అతడిని ఆపేందుకు విష్ణు ఒక మానవ రాజకుమారుడు అయిన రాముడిగా అవతరిస్తాడు. ఇక్కడినుంచే మొదలవుతుంది శాశ్వత యుద్ధం. రాముడు వర్సెస్ రావణుడు. మనిషి వర్సెస్ రాక్షసుడు. రామాయణం ఒక బ్రహ్మాండ యుద్ధ గాథ. శాశ్వత విధి. గొప్ప విజయం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. నిర్మాత నమిత్ మల్హోత్రా మాట్లాడుతూ– ''ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులకు సంబంధించిన ఒక సాంస్కృతిక ఉద్యమం. రామాయణంతో మేము కేవలం చరిత్రను తిరిగి చెబుతున్నట్లుగా కాదు... మన వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తున్నాం'' అని అన్నారు. ఇక ఈ సినిమాకు ఆస్కార్ అవార్డు విన్నింగ్ సంగీత దర్శకులు హాన్స్ జిమ్మర్, ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. హాలీవుడ్‌లో అగ్రశ్రేణి స్టంట్ డైరెక్టర్స్ టెర్రీ నోటరీ, గై నోరిస్ యుద్ధ సన్నివేశాలను రూపొందిస్తున్నారు. హాలీవుడ్ ప్రొడక్షన్ డిజైనర్ రవి బన్సల్, రాంసే ఎవరీ ప్రొడక్షన్ డిజైనర్స్‌గా చేస్తున్నారు.

సైకో కిల్లర్‌గా చేయాలని ఉంది

– వర్ష బొల్లమ్మ



''హీరోయిన్‌గా కొన్ని సినిమాలు చేశాను. అయితే క్యారెక్టర్ ఆర్టిస్టుగా అవకాశం వచ్చినా చేస్తాను. స్క్రీన్‌పై వర్ష బాగా నటించిందనే పేరు తెచ్చుకుంటే చాలు. ఉదాహరణకు నిత్యా మీనన్‌గారికి మంచి పెర్ఫార్మర్‌గా పేరుంది. ఆమెలా పేరు తెచ్చుకోవాలని ఉంది. 'తమ్ముడు' కథ విన్నప్పుడు, ఈ సినిమాలో నేను చేసిన చిత్ర క్యారెక్టర్ కొత్తగా అనిపించింది. సవాల్‌గా తీసుకుని, ఈ సినిమా చేశాను'' అని హీరోయిన్ వర్ష బొల్లమ్మ అన్నారు. నితిన్ హీరోగా నటించిన యాక్షన్ చిత్రం 'తమ్ముడు'. ఈ చిత్రంలో లయ, సప్తమీ గౌడ, వర్ష బొల్లమ్మ, బాల నటి శ్రీరామ్ దిత్య ఇతర కీలక పాత్రల్లో నటించారు. శ్రీరామ్ వేణు దర్శకత్వంలో 'దిల్' రాజు, శిరీష్ నిర్మించిన ఈ సినిమా నేడు విడుదలవుతోంది. ఈ సందర్భంగా గురువారం విలేకరుల సమావేశంలో వర్ష బొల్లమ్మ మాట్లాడుతూ– ''అక్కాతమ్ముడు సెంటిమెంట్ నేపథ్యంలో సాగే సినిమా 'తమ్ముడు'. కానీ కథలో చాలా లేయర్స్ ఉన్నాయి. ఈ సినిమాలో నితిన్ క్యారెక్టర్ జైకి ఓ డ్రైవింగ్ ఫోర్స్‌లా ఉంటుంది చిత్ర పాత్ర. ఏదైనా చేయాలనుకుంటే వెంటనే చేసేయాలనుకునే మనస్తత్వం చిత్రది. ఈ సినిమా కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నాను. ఇక ఓ సైకో కిల్లర్ రోల్ చేయాలన్నది నా ఆకాంక్ష. ప్రస్తుతం 'కానిస్టేబుల్ కనకం' వెబ్ సిరీస్, మరో వెబ్ సిరీస్‌లో నటిస్తున్నాను. మరో రెండు సినిమాలు ఉన్నాయి'' అని అన్నారు.

పైరసీ నియంత్రణకి కఠిన చర్యలు

– 'దిల్' రాజు


● 'దిల్' రాజు, ప్రియాంక

''చిత్ర పరిశ్రమకి వీడియో పైరసీ అన్నది చాలా నష్టం కలిగిస్తోంది. ఈ పైరసీ నియంత్రణకి కఠిన చర్యలు చేపడుతున్నాం... ఇందుకోసం త్వరలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నాం'' అని తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ 'దిల్' రాజు తెలిపారు. ఎఫ్‌డీసీ ఎండీ సీహెచ్ ప్రియాంకతో కలిసి గురువారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 'దిల్' రాజు మాట్లాడుతూ– ''రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పలు కీలక సమావేశాలు నిర్వహించాం. సినిమా ఇండస్ట్రీ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణ సిద్ధం చేస్తున్నాం. ఎఫ్‌డీసీ నోడల్ ఏజెన్సీగా ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సైబర్ సెల్, పోలీస్ శాఖల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి, సినిమా షూటింగ్‌లకు ఆన్‌లైన్ అనుమతులపైనా చర్చించనున్నాం. సినీ పరిశ్రమ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందరం కలిసి సినీ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది'' అన్నారు. ''ఇండస్ట్రీ సమస్యలను ఎవరైనా మా దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తాం'' అని ఎఫ్‌డీసీ ఎండీ సీహెచ్ ప్రియాంక హామీ ఇచ్చారు.

ప్రతి ఒక్కరిలో సోలో బాయ్ ఉంటాడు


● సతీష్

''ప్రేక్షకులకు మంచి సినిమాలు అందించాలనే ఆశయంతో నిర్మాతగా వచ్చాను. అయితే ముందు కొన్ని సినిమాలకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేశాను. ఆ తర్వాత డబ్బు సంపాదించుకుని వద్దామని రియల్ ఎస్టేట్ బిజినెస్‌లోకి వెళ్లి, డబ్బు సంపాదించి, నిర్మాతగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాను. నేను ఓ ప్రయోగంగా నిర్మించిన 'బట్టల రామస్వామి బయోపిక్కు' (2021) సినిమా మాకు వర్కవుట్ అయింది'' అని సెవెన్‌హిల్స్ సతీష్ అన్నారు. 'బిగ్‌బాస్' ఫేమ్ గౌతమ్ కృష్ణ, రమ్య పసుపులేటి, శ్వేత అవస్థి హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'సోలో బాయ్'. నవీన్ కుమార్ దర్శకత్వంలో సెవెన్‌హిల్స్ సతీష్ నిర్మించిన ఈ చిత్రం నేడు విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం విలేకరుల సమావేశంలో సతీష్ మాట్లాడుతూ– ''జీవితంలో కష్టపడుతూ సొంతంగా తన కాళ్ల మీద తాను నిలబడాలని ఆలోచనతో సాగే సినిమా 'సోలో బాయ్'. ప్రతి ఒక్కరిలో కనిపించే సోలో బాయ్ క్యారెక్టర్‌ను ఈ సినిమాలో గౌతమ్ కృష్ణ చేశారు. నెక్ట్స్ థ్రిల్లర్ జానర్ కథతో నార్నే నితిన్‌తో ఓ సినిమా చేయబోతున్నాను. అలాగే నా దగ్గర ఓ కథ ఉంది. ఆ సినిమాకు దర్శకత్వం వహించాలని ఉంది'' అన్నారు.

ఓటీటీ – ఇది చూడొచ్చు


నమ్మకమే పెద్ద బూచి

ఓటీటీలో 'ఇది చూడొచ్చు' అనే ప్రాజెక్ట్స్ చాలా ఉంటాయి. ప్రస్తుతం స్ట్రీమ్ అవుతున్న వాటిలో 'విరాటపాలెం–పీసీ మీనా రిపోర్టింగ్' సిరీస్ ఒకటి. ఈ సిరీస్ గురించి తెలుసుకుందాం.



మనిషి మనుగడకు నమ్మకమే పునాది. మనం నమ్మిన సిద్ధాంతమే మనల్ని నడిపిస్తుంది. కానీ ఆ నమ్మకం మూఢ నమ్మకం కాకూడదు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోజుల్లో కూడా మూఢ నమ్మకాల వల్ల చాలా చోట్ల జరగరానివి జరుగుతుండడం ఆందోళనకరం. మూఢనమ్మకం మూర్ఖత్వమేనని చెప్పేదే 'విరాటపాలెం–పీసీ మీనా రిపోర్టింగ్' సిరీస్. జీ5 వేదికగా స్ట్రీమ్ అవుతోన్న ఈ సిరీస్ కథాంశమంతా దాదాపు మూఢనమ్మకాల మీదే కొనసాగుతుంది. అలాగే సిరీస్‌లోని ప్రతి ఎపిసోడ్ ఎంతో ఉత్కంఠ రేపుతుందనడంలో సందేహం లేదు. ఇక కథాంశంలోకి వస్తే... 1980 సంవత్సరంలో ప్రకాశం జిల్లా ఒంగోలు ప్రాంతంలోని ఓ మారుమూల పల్లెటూరులో జరిగిన కథే ఈ సిరీస్. ఆ ఊరిలో పెళ్ళైన మొదటిరాత్రే పెళ్ళికూతుళ్ళు రక్తపు వాంతులు చేసుకుని చనిపోతుంటారు. దాదాపు పది సంవత్సరాల నుండి ఇలానే ఊళ్ళో జరగడం చూసి ఊళ్ళోని జనాలు తమ ఊరికి పెద్ద శాపం తగిలిందనుకుని కుమిలిపోతుంటారు. అంతేకాదు... ఆ ఊళ్ళో పెళ్ళి చేసుకోవడానికి కూడా జంకుతుంటారు. ఇదే సమయంలో ఆ ఊరికి కానిస్టేబుల్ మీనా కొత్తగా ట్రాన్స్‌ఫరై వస్తుంది. ఇలా పెళ్ళి కూతుళ్ళు చనిపోవడం చూసి మీనా దీనిపై విచారణ ప్రారంభిస్తుంది. ఒక దశలో విచారణ ఏదీ కొలిక్కి రానందున తానే పెళ్ళి పీటలెక్కి విచారణను వేగవంతం చేస్తుంది. పెళ్ళి చేసుకోబోతున్న మీనా కూడా తాళి కట్టించుకున్న తరువాత రక్తపు వాంతులు చేసుకుంటుంది. ఆ తరువాత కథ అనుకోని మలుపులు తిరుగుతుంది. మరి... పెళ్ళి కూతురు అయిన మీనా ఈ కేసును సాల్వ్ చేయగలిగిందా? అసలు ఈ పెళ్ళి కూతుళ్ళు చనిపోవడానికి కారణం ఆ ఊరికి పట్టిన శాపమేనా? ఇవన్నీ తెలుసుకోవాలంటే 'విరాటపాలెం–పీసీ మీనా రిపోర్టింగ్' సిరీస్ చూడాల్సిందే. చిన్న కథతో ఉత్కంఠ రేపే పాయింట్‌తో ఊహకందని ట్విస్టులతో ప్రేక్షకుడిని ఉర్రూతలూగించే ఈ సిరీస్ చూడదగినదే. పిల్లలు లేకుండా పెద్దలు చూడగలిగే ఈ సిరీస్ వాచబుల్ ఫర్ ది వీకెండ్

– హరికృష్ణ ఇంటూరు


'అభివృద్ధి ఎంత ముఖ్యమో... సంక్షేమమూ అంతే ముఖ్యం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 10+8 వెల: ₹ 5.50

సంపుటి: 18 సంచిక: 103

శుక్రవారం 4-7-2025



కార్మికులకు కరెంటు గండం

విద్యుత్‌షాక్‌తో ఓ అన్‌మ్యాన్డ్ కార్మికుడు చని పోగా, మరొకరికి గాయాలయ్యాయి. - 4లో



పార్టీ ఆఫీసుకు వస్తాం..

బీఆర్‌ఎస్ నేతలపై ఎంపీ చామల కిరణ్ కుమార్ హాట్ కామెంట్లు చేశారు. - 4లో

SIMULTANEOUSLY PRINTED AT WARANGAL | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM



గుండెను గుచ్చే అందమైన ముల్లు

నటీ నటులతో పాటు ఇతరులు తీసుకునే సౌందర్య చికిత్సలు, గుండెపై అవి చూపే ప్రభావాలపై ప్రత్యేక కథనం..

- వివరాలు 2లో



నీ కోసం.. నేనున్నానని..

జీవితంలోని సంక్షోభ సమయాల్లో తన తల్లి తనకు అండగా నిలబడిందని బాలీవుడ్ నటుడు అమీర్‌ఖాన్ చెప్పారు.

- వివరాలు 2లో



మత్స్యకార మణిహారం..

కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారానికి ఎంపికైన ప్రసాద్ సూరి 'సాక్షి'తో పంచుకున్న ముచ్చట్లు..

- వివరాలు ఫ్యామిలీ యువర్స్‌లో



గూగుల్ వారి 'మైక్రో లెర్నింగ్'..

సంవత్సరాలు కాదు.. నెలలు కాదు.. జస్ట్ నిమిషాల్లో చేసే గూగుల్ కోర్సుల వివరాల సమాహారం..

- వివరాలు ఫ్యామిలీ యువర్స్‌లో

న్యూస్‌రీల్

స్టాక్ ట్రేడింగ్ పేరుతో రూ.12 లక్షలు స్వాహా

భూపాలపల్లి అర్బన్: స్టాక్ ట్రేడింగ్ పేరిట రూ.12లక్షలు సైబర్ నేరగాళ్లు స్వాహా చేశారు. ఈ ఘటన భూపాలపల్లి పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. స్థానిక సీఐ నరేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కృష్ణాకాలనీకి చెందిన ఓ ఉద్యోగిని నాలుగు రోజుల క్రితం వాట్సాప్ ద్వారా స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ అడ్వయిజర్లమని కావ్య, సంధ్య అనే మహిళలు సంప్రదించారు. పెట్టుబడి ప్రణాళికలను వివరిస్తూ మీరు కేవలం 15 రోజుల్లో 50శాతం లాభాలు పొందవచ్చని నమ్మించారు. దీంతో ఆశపడిన సదరు ఉద్యోగి మొదట రూ.లక్ష పెట్టుబడి పెట్టగా, దానికి లాభాలు వచ్చాయని సైబర్ నేరగాళ్లు పంపించారు. ఆ తరువాత బాధితుడు దశల వారీగా రూ.12లక్షల వరకు పెట్టుబడి పెట్టాడు. రెండు రోజుల తరువాత సైబర్ నేరగాళ్లు వాట్సాప్ నంబర్లు మార్చేశారు. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు భూపాలపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉగ్రప్రభ, త్వరితాక్రమాల్లో భద్రకాళి



హన్మకొండ కల్చరల్ : వరంగల్ నగరంలోని శ్రీభద్రకాళి దేవాలయంలో నిర్వహిస్తున్న శాకంబరీ నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా గురువారం ఎనిమిదవ రోజు అమ్మవారిని ఉగ్రప్రభ, త్వరితాక్రమాల్లో పూజలు నిర్వహించారు. అర్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో వేదపండితులు ఉదయం అమ్మవారికి సుప్రభాతసేవ, నిత్యాహ్నికం నిర్వహించి పూలమాలలతో అలంకరించారు. అనంతరం కాళీక్రమాన్ని అనుసరించి స్నపనభేరాన్ని ఉగ్రప్రభమాతగా, షోడశీక్రమాన్ని అనుసరించి భోగభేరాన్ని త్వరితామాతగా అలంకరించి పూజలు జరిపారు. ఈఓ శేషుభారతి, సిబ్బంది, ధర్మకర్తలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.


జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ

కేయూ క్యాంపస్ : హనుమకొండలోని ప్రభుత్వ పింగిళి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రెండ్రోజుల పాటు జరిగే జాతీయ సదస్సు బ్రోచర్‌ను గురువారం కేయూ వీసీ ప్రొఫెసర్ కె.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం, ఆ కళాశాల ప్రిన్సిపాల్ బి.చంద్రమౌళితో కలిసి ఆవిష్కరించారు. సెప్టెంబర్ 17, 18 తేదీల్లో ఈ సదస్సు నిర్వహించనున్నట్లు చంద్రమౌళి తెలిపారు. ఆర్థిక రంగంలో మానవ వనరుల నిర్వహణ, నివేదికల విశ్లేషణకు ఈ సదస్సు దోహదం చేస్తుందని సదస్సు కన్వీనర్ డాక్టర్ పెండ్యాల రాజిరెడ్డి తెలిపారు. కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ కె.రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ జి.సుహాసిని, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ సురేష్‌బాబు, వాణిజ్యశాస్త్ర విభాగం అధిపతి సారంగపాణి, అధ్యాపకులు రాజు, సుమలత, సమత, సురేష్, హేమలత తదితరులు పాల్గొన్నారు.

తీర్థయాత్రలకు ప్రత్యేక రైలు



జనగామ: దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు రైల్వే శాఖ భారత్ గౌరవ్ టూరిస్ట్ ట్రెయిన్ ద్వారా సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందని టూరిజం అసిస్టెంట్ మేనేజర్(ఐఆర్‌సీటీసీ) పీవీ వెంకటేష్ తెలిపారు. జనగామ రైల్వేస్టేషన్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 19వ తేదీ నుంచి 26 వరకు తీర్థయాత్రల కోసం ప్రత్యేక ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు స్పష్టం చేశారు. దివ్యదక్షిణ జ్యోతిర్లింగ యాత్రలో భాగంగా తిరువణ్ణామలై(అరుణాచలం), రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేంద్రం, తిరుచ్చి, తంజావూరు క్షేత్రాలను సందర్శించవచ్చన్నారు. ఒక్కొక్కరికీ సాధారణ టికెట్ రూ.14,100, థర్డ్ ఏసీ రూ.22,300, సెకండ్ ఏసీ రూ.29,200 టికెట్ ధర నిర్ణయించినట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు టికెట్ బుకింగ్ కోసం 97013 60701, 92810 30711, 9281030 712, 92814 95843, 92810 30750 నంబర్లలో సంప్రదించాలని కోరారు.



గోదావరికి జలకళ

మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రాణహిత నది గోదావరితో కలిసి పరవళ్లు తొక్కుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీకి జలకళ ఉట్టిపడుతోంది. 85 గేట్లు ఎత్తి వేయడంతో ఆ వరద తుపాకులగూడెం సమ్మక్క సాగర్ బ్యారేజీకి చేరుకుంటోంది. మధ్యలో ఇంద్రావతి నది కలవడంతో 94,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో బ్యారేజీకి వస్తోంది. - 4లో

ఊరి మధ్యలో.. ఊడల మర్రి

శాయంపేట : ఇంతింతై..వటుడింతై అన్నట్లు.. మర్రి మొక్క, ఊడలతో మహా వృక్షంగా మారింది. ఊరి మధ్యలో నాటిన మర్రి మొక్క.. నేడు ఊడలతో ఎందరికో నీడనిస్తోంది. హనుమకొండ జిల్లా శాయంపేట మండలం జోగంపల్లి సెంటర్‌లో ఊడల మర్రి, రాళ్లచెట్టు 30ఏళ్లుగా గ్రామస్తులకు నీడను అందిస్తున్నాయి. జోగంపల్లి నుంచి వేరే గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు ఎండ, వానకు నీడనిచ్చి కాపాడుతోంది. అంతేకాకుండా గ్రామంలోని వృద్ధులు ఉదయం నుంచి సాయంత్రం వరకు మర్రిచెట్టు నీడన కూర్చొని కాలక్షేపం చేస్తున్నారు. 35ఏళ్ల క్రితం కూచన మొగిలి అనే వ్యక్తి.. ఊడల మర్రి, రాళ్ల చెట్లను నాటడంతో అవి పెరిగి మహా వృక్షాలై వాటి నీడన సేదదీరుతున్నామని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే మర్రిచెట్టు నీడను రచ్చబండగా మార్చేశారు. ఈ చెట్టు నీడన సైకిల్ షాపు, పచార్ కొట్టు, సెలూన్ షాపులను ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందుతున్నారు.

మర్రి నీడన కాలక్షేపం చేస్తా..



35ఏళ్ల క్రితం గ్రామంలో ఒకరు చనిపోగా కట్టెల కోసం వెళ్లా. కట్టెల మొదలల్లో మర్రి, రాళ్ల చెట్ల మొలక ఉండడాన్ని గమనించి వాటిని గ్రామంలోని సెంటర్‌లో ఉన్న ఖాళీ స్థలంలో నాటిన. అవి నేడు ఊడల మర్రిగా.. మహా వృక్షంగా మారడాన్ని చూస్తే ఎంతో ఆనందంగా ఉంది. నేను రోజు మర్రి నీడన కాలక్షేపం చేస్తాను. ప్రతీ ఒక్కరు తమ ఇళ్లలో తల్లిదండ్రుల పేరుతో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.

– కూచన మొగిలి, గ్రామస్తుడు



జోగంపల్లిలో మహా వృక్షంగా మర్రిచెట్టు



ముదురుతున్న విభేదాలు



పతాకస్థాయికి ఓరుగల్లు కాంగ్రెస్ రాజకీయాలు

పార్టీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌ను కలిసిన కొండా దంపతులు

- తాజా రాజకీయ పరిస్థితులపై నివేదిక.. తాము లాయల్‌గా ఉన్నామని వివరణ
- తగ్గేదేలేదంటున్న కొండా సురేఖ దంపతుల వ్యతిరేక వర్గం
- హైకమాండ్ విచారణ, నిర్ణయంపై వేచిచూసే ధోరణి

సాక్షిప్రతినిధి, వరంగల్:

ఉమ్మడి వరంగల్‌లో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతల మధ్య వర్గపోరు పతాకస్థాయికి చేరింది. చినికి చినికి గాలివానగా మారుతున్న తూర్పు కాంగ్రెస్ నేతల పోరు ఇతర జిల్లాకు కూడా పాకుతోంది. పార్టీ ఎమ్మెల్యేలు, నేతలపై మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళీధర్‌రావుల వ్యాఖ్యలు.. ఆ తర్వాత హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల భేటీ, ఏఐసీసీ, టీపీసీసీలకు ఫిర్యాదులు రాజకీయ దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ వివాదం కొనసాగుతున్న తరుణంలోనే మరోసారి మీడియాతో మాట్లాడిన కొండా మురళి ఎన్నికల్లో రూ.70 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొనడం.. ఆ వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్, బీజేపీ నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం మరో వివాదానికి తెర తీసింది. ఇదంతా జరుగుతున్న సమయంలోనే కొండా మురళికి టీపీసీసీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ మల్లు రవి నోటీసులు జారీ చేయడం.. కొండా దంపతులు హైదరాబాద్‌లో క్రమశిక్షణ సంఘానికి ఇచ్చిన వివరణ సమయంలో చేసిన వ్యాఖ్యలు కూడా పార్టీ వర్గాల్లో దుమారం రేపుతున్నాయి.

వరంగల్ కాంగ్రెస్‌లో ముదురుతున్న వర్గపోరు

ఏఐసీసీ, టీపీసీసీల నిర్ణయాలు ఎలా ఉన్నా.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ గ్రూపు రాజకీయాలు రోజు రోజుకూ తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయి. మంత్రి కొండా సురేఖ దంపతులు వర్సెస్ ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్ నాగరాజు ఇతర ఎమ్మెల్యేలు ఒకరిపై ఒకరు పరస్పర ఫిర్యాదులు, విమర్శలు, వివరణలు రోజుకో తీరుగా మారుతున్నాయి. ఇరు వర్గాలనుంచి ఫిర్యాదులు, వివరణలు తీసుకున్న అధిష్టానం విచారణ జరుపుతుండగా కూడా వరంగల్ ఉమ్మడి జిల్లాలో గ్రూపు విభేదాలు ఆగడంలేదు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలపై మంత్రి కొండా సురేఖ భర్త మురళి ఇటీవల చేసిన విమర్శలపై ప్రత్యర్థి వర్గం తీవ్రంగా స్పందించి పూసగుచ్చినట్లు అధిష్టానానికి ఫిర్యాదు చేసింది. అదే విధంగా కొండా మురళి విమర్శలను తిప్పికొట్టడం, తమ ఫిర్యాదులపై టీపీసీసీ త్వరగా నిర్ణయం తీసుకోవాలనే డిమాండ్‌తో మంత్రి కొండా సురేఖ వ్యతిరేక గ్రూపు ప్రత్యేకంగా సమావేశమై తగ్గేదేలేదంటూ అధిష్టానంపై ఒత్తిడి పెంచుతోంది. ఇదే క్రమంలో ఈ నెల 5లోగా మురళిపై చర్యలు తీసుకోవాలని కూడా ఎమ్మెల్యేలు పీసీసీ అధిష్టానాన్ని కోరారు. వెంటనే స్పందించిన క్రమశిక్షణ సంఘం కొండా మురళికి మూడు రోజుల కిందట ఇచ్చిన నోటీసుల మేరకు గురువారం కొండా దంపతులు హైకమాండ్‌ను కలిసి చేసిన వ్యాఖ్యలు కూడా చర్చకు దారి తీశాయి.

మీనాక్షి నటరాజన్‌తో భేటీలో కీలకాంశాలు..

రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త,

- మిగతా 4లో



ఉల్లం'ఘనుల'పై కొరడా

'గ్రేటర్' ట్రేడ్ వ్యాపార సంస్థలకు కమర్షియల్ ట్యాక్స్

వీఎల్‌టీపై బాదుడే

- జల్లెడ పడుతున్న రెవెన్యూ, ప్రజారోగ్య విభాగం సిబ్బంది
- గ్రేటర్ వరంగల్ ఆదాయం పెంపే లక్ష్యంగా ప్రత్యేక బృందాలు
- కమిషనర్ వార్నింగ్‌తో కదిలిన యంత్రాంగం

వరంగల్ అర్బన్ : బల్దియాకు ప్రతీ ఏడాది రావాల్సిన రూ.కోట్ల ఆదాయం చేజారిపోయింది. అన్నీ తెలిసి చేతివాటానికి అలవాటు పడిన అధికారులు కళ్లున్నా కబోధులయ్యారు. అడ్డదారిలో జేబులను నింపుకుంటున్నారు. ఇటీవల గ్రేటర్ వరంగల్ కమిషనర్‌గా విధుల్లో చేరిన చాహత్ బాజ్ పాయ్ పిన్‌పాయింట్‌గా లెక్కలు వేసి తప్పిదాలను బహిర్గతం చేయడంతో ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ పన్నుల్లో తేడాలొస్తే

- మిగతా 4లో

లెక్క.. పక్కా

వాణిజ్య, నివాస గృహాల పన్ను మగింపును ఒకవైపు భువన్ యాప్ ద్వారా కొలతల తీసుకోవడంతోపాటు మాన్యువల్‌గా కొలతలు వేసేందుకు బల్దియా పన్నుల విభాగం సిబ్బంది రంగంలోకి దిగారు. జోన్ల వారీగా భవనాల పింత్ ఏరియాను వడబోసి పన్ను కేటాయింపులు చేపట్టేందుకు శ్రమిస్తున్నారు. నామమాత్రపు పన్ను చెల్లిస్తూ బల్దియా ఆదాయానికి గండి కొడుతున్న వారిపై కొరడా ఝుళిపించనున్నారు. నిర్మాణాలను అంగుళం వదలకుండా వాణిజ్య, నివాస నిర్మాణాలను కొలతలు వేసి పన్ను బాదుతారు. అంతేకాకుండా ట్రేడ్ లైసెన్స్ తీసుకోని వాణిజ్య సంస్థలకు రెట్టింపు చార్జీలు విధిస్తూ పన్ను బాదనున్నారు. దీంతో వ్యాపార, నివాస యజమానులకు కొంత ఆందోళన కలుగుతోంది. ఇంతకాలం పన్ను ఎగ్గొట్టడానికి అలవాటుపడిన వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఏది ఏమైనా కొత్త కమిషనర్ నిర్ణయం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

శాశ్వత పనులపై మాస్టర్‌ప్లాన్

మహాజాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- భక్తులకు సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టండి
- రాష్ట్ర దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్
- మేడారంలో అమ్మవార్లకు పూజలు, మాస్టర్ ప్లాన్‌పై పరిశీలన



పూజారులతో మాట్లాడుతున్న శైలజారామయ్యర్

ఎస్ఎస్‌తాడ్వాయి:

మేడారంలో భక్తుల సౌకర్యార్థం శాశ్వత నిర్మాణాల కోసం రూపొందిస్తున్న మాస్టర్ ప్లాన్ పక్కాగా ఉండాలని రాష్ట్ర దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్ అన్నారు. గురువారం ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారం ఐటీడీఏ గెస్ట్‌హౌస్ సమావేశ మందిరంలో కలెక్టర్ దివాకర టీఎస్, అడ్వయిజర్ గోవిందహరిలతో కలిసి ఆమె 2026లో నిర్వహించనున్న మహాజాతరపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శైలజారామయ్యర్ మాట్లాడుతూ మేడారం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాల ఏర్పాటు కోసం స్టూడియో వన్ ఆర్కిటెక్ట్ డిజైనర్లు రూపొందించిన మాస్టర్‌ప్లాన్‌పై క్షేత్రస్థాయిలో పరిశీలన, పూజారులు, అధికారులతో చర్చించేందుకు సమావేశ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పనుల మాస్టర్ ప్లాన్ నివేదికను కమిటీ క్షేత్రస్థాయిలో పరిశీలించి, పక్కా ప్రణాళికతో రూపొందించాలన్నారు. కోటి న్నరమంది భక్తులు హాజరయ్యే ఈ నాలుగు రోజుల మహాజాతరకు జిల్లా యంత్రాంగం తగిన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని, గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వసతులు కల్పించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు మహేందర్, సంపత్‌రావు, ఆర్డీఓ వెంకటేష్, ఏపీఓ వసంతరావు, మేడారం ఈఓ వీరస్వామి, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, పూజారులు, అధికారులు పాల్గొన్నారు.

మాస్టర్‌ప్లాన్‌పై క్షేత్రస్థాయిలో పరిశీలన..

మేడారంలో శాశ్వత నిర్మాణాలపై స్టూడియో వన్ ఆర్కిటెక్ట్ డిజైనర్ల బృందం రూపొందించిన మాస్టర్ ప్లాన్‌పై ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్, కలెక్టర్ దివాకర్ టీఎస్, ఎండోమెంట్ అడ్వయిజర్ గోవిందహరి, జిల్లా అధికారులతో కలిసి మేడారం పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జంపన్నవాగు, చిలకలగుట్ట, ఆర్టీసీ బస్టాండ్ వైజంక్షన్ ప్రాంతాలను సందర్శించారు. ఈప్రాంతాల్లో రూపొందించిన మాస్టర్‌ప్లాన్ అభివృద్ధి పనుల వివరాలను అధికారులు ఆమెకు వివరించారు. గద్దెల విస్తీర్ణంపై పూజారుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కమిటీ ఏర్పాటు చేసుకుని మార్పులు, చేర్పులపై వివరిస్తామని పూజారులు తెలిపారు. కన్నెపల్లిలోని సారలమ్మ గుడిని శైలజారామయ్యర్ సందర్శించి పరిశీలించారు. ముందుగా వారు సమ్మక్క- సారలమ్మలను దర్శించుకుని పూజలు చేశారు. శైలజారామయ్యర్‌కు జగ్గారావు బెల్లం ప్రసాదం అందజేశారు.



అదిగదిగో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ

కాజీపేట మండలం అయోధ్యపురంలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మొత్తం 162 ఎకరాల్లో పనులు ప్రారంభించారు. ఇప్పటికే పలు విభాగాల షెడ్ల పనులు పూర్తయ్యాయి. పనులు పూర్తయి ప్రారంభమైతే ఏటా 600 కోచ్‌లు తయారు చేయనుంది. - సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, హన్మకొండ


అన్నదాతలకు అర్థమయ్యేలా..

- పొలంబాట ద్వారా విద్యుత్ ప్రమాదాలపై అవగాహన
- రైతులను చైతన్యపరుస్తున్న డీఈ టెక్నికల్, అధికారులు

4 లో

ములుగు సర్కిల్‌కు మార్గం సుగమం

- టీజీఎన్పీడీసీఎల్‌లో కొత్త విద్యుత్ సర్కిళ్ల ఏర్పాటు
- పోస్టుల మంజూరుతో సర్కిల్ ఏర్పాటుకు లైన్ క్లియర్



హన్మకొండ : టీజీఎన్పీడీసీఎల్ ములుగు విద్యుత్ సర్కిల్ కార్యాలయం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. సర్కిల్‌కు కొత్త పోస్టుల మంజూరుతో జిల్లా విద్యుత్ వినియోగదారుల కలలు నెరవేరనున్నాయి. జిల్లాల పునర్విభజనలో ముందుగా ములుగు ప్రాంతాన్ని కలుపుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లాను ఏర్పాటు చేశారు. అనంతరం నూతనంగా ములుగు జిల్లాను ఏర్పాటు చేశారు. జిల్లాగా ములుగు ఏర్పడిన ఎన్పీడీసీఎల్ యాజమాన్యం భూపాలపల్లి సర్కిల్‌లోనే కొనసాగిస్తున్నారు. నూతన సర్కిల్‌కు అధికారులు, ఉద్యోగులు రావాలంటే ప్రభుత్వం

- మిగతా 4లో

నాలుగేళ్లుగా నాన్చుడే!

మామునూరులో జైలు నిర్మాణానికి ముందుకు పడని అడుగు

- 2021లో 101 ఎకరాల భూమి కేటాయించిన అప్పటి ప్రభుత్వం
- నిధులు మంజూరు చేయకపోవడంతో ప్రారంభంకాని పనులు
- ఖైదీలను ఇతర జైళ్లకు తీసుకెళ్లేందుకు పోలీసుల ఇబ్బందులు
- ప్రస్తుతం ఓపెన్ ఎయిర్ జైలులో 17మందికి తాత్కాలిక రక్షణ


సాక్షి, వరంగల్:

వరంగల్ సెంట్రల్ జైలు ఉన్నట్టా.. లేనట్టా అనే అనుమానాలు కలుగుతున్నాయి. వరంగల్ నడిబొడ్డున ఉన్న సెంట్రల్ జైలును 2021 జూన్ 14న కూల్చివేతలు ప్రారంభించి 20 రోజుల్లోనే నేలమట్టం చేశారు. ఈ స్థలంలో 24 అంతస్తులతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులు చేపట్టారు. 2021 జూన్‌లో అప్పటి ప్రభుత్వం మామునూరులోని నాలుగో బెటాలియన్‌కు చెందిన 101 ఎకరాల స్థలాన్ని జైలుకు కేటాయించింది. వరంగల్ సెంట్రల్ ప్రిజన్ అండ్ ఓపెన్ ఎయిర్ జైలు నిర్మిస్తామని చెప్పి నాలుగేళ్లు పూర్తవుతున్నా ఇప్పటివరకు పనులు మొదలుకాలేదు. అసలు ఈ సెంట్రల్ జైలు నిర్మాణానికి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం రూ.254 కోట్లను పరిపాలన సంబంధమైన అనుమతులే ఇచ్చింది. కానీ, నిధులు మంజూరు

- మిగతా 4లో



సెంట్రల్ జైలు నిర్మాణానికి మామునూరు క్యాంపులో ప్రభుత్వం కేటాయించిన స్థలం



'కాంటా లగా' మ్యూజిక్ ఆల్బమ్ ఫేమ్, ప్రముఖ బాలీవుడ్ నటి షెఫాలీ జరీవాలా బ్యూటీ ట్రీట్‌మెంట్‌లో భాగంగా ఓ ఇంజెక్షన్ తీసుకున్న కొద్దిసేపటికే కార్డియాక్ అరెస్ట్‌తో మృతిచెందిన సంఘటన ఇటీవల చాలా సంచలనం రేపింది. షెఫాలీ అనేక ఏళ్లుగా ఈ చికిత్స తీసుకుంటున్నప్పటికీ ఆరోజు ఆమె ఉపవాసంలో ఉండి... ఇంజెక్షన్ తీసుకున్నందున ఇలా జరిగిందనే వార్తలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో సాధారణంగా నటీనటులతో పాటు ఇతరులు తీసుకునే బ్యూటీ చికిత్సలనూ అలాగే... గుండెపై వాటి ప్రభావాలను చూద్దాం...



'అందమె ఆనందం... ఆనందమె జీవిత మకరందం' అంటూ తెలుగు కవులు వినిపించారూ... వివరించారు. అందం ఆనందాన్నిస్తుంది. దానికి ప్రాణాల్ని మూల్యంగా చెల్లించాలా అన్నది సమాజం అడుగుతున్న ప్రశ్న. ఈ నేపథ్యంలో అసలు బ్యూటీ చికిత్సలో జరిగేదేమిటి, వాటి పర్యవసానాలేమిటి, గుండెపైన వాటి ప్రభావాలేమిటో తెలుసుకుందాం. మొదట్లో సినీతారలు... తర్వాత్తర్వాత క్రమంగా బాగా ధనవంతులు మొదలు... నేడు సామాన్యుల వరకూ సౌందర్య కాంక్ష చేరింది. ఇప్పుడు పార్లర్‌కు వెళ్లడమన్నది మధ్యతరగతీ, దిగువ మధ్యతరగతికీ సాధారణమైంది. మెరుస్తున్న మేని నిగారింపు, యూత్‌ఫుల్ లుక్‌తో కనిపించడం అందరికీ ఇష్టమైన అంశమైంది. బ్యూటీ థెరపీ లేదా ఈస్థటిక్ ట్రీట్‌మెంట్ అని పిలిచే సౌందర్య చికిత్సల్లో రక్తనాళం ద్వారా నేరుగా రక్తంలోకి పంపించే గ్లుటాథియోన్ డ్రిప్స్ మొదలుకొని రకరకాల మీసోథెరపీ (మీసో థెరపీ అంటే చర్మంలో ఉండే మూడు పొరల్లోని మధ్యపొరపై ప్రభావం చూపేవి) మందులూ, కొలాజెన్ పౌడర్లు, చర్మం నిగారింపుతో ఫెయిర్‌గా కనిపించేందుకు వాడే ఇంజెక్షన్లు, పైపూతగా వాడే క్రీములు, పౌడర్లు... ఇలా రకరకాల ట్రీట్‌మెంట్లు ఉంటాయి. పైకి మిలమిలా మెరుస్తూ ఉండే చర్మం వెనక కొన్ని నల్లటి చిక్కటి చీకటి రహస్యాలూ ఉంటాయి. కొన్నింటిపైన ఓ మేరకు నియంత్రణలు ఉన్నప్పటికీ... మరికొన్నింటి విషయంలో అసలు ఎలాంటి అదుపూ లేకుండా ఏమాత్రం శిక్షణ లేనివారూ, తమకు ఎలాంటి పరిజ్ఞానమూ లేనివారూ చేసేవి కూడా ఉంటాయన్నది ఓ నగ్న సత్యం.



డాక్టర్ సంజూషా కుంచ
సీనియర్ డర్మటాలజిస్ట్

• కాంటా లగా

గుండెను గుచ్చే అందమైన ముల్లు

నిర్వహణ: యాసీన్

ఎందుకీ అనర్థాలు...

ఈ అనర్థాలకు చాలా కారణాలు ఉంటాయి.
- చట్టపరంగా వీటిని అదుపు చేసే యంత్రాంగం కొరవడటం
- యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫామ్స్ ద్వారా ఈ తరహా క్లినిక్‌లూ, చికిత్సల గురించి విపరీత ప్రచారం
- ఏమాత్రం అర్హతా, పర్యవసానాలపై అవగాహన లేని అనర్హులు చికిత్సలందించడం.

అన్నిటికంటే ముఖ్యంగా వినియోగదారుల్లో కొరవడిన అవగాహన : ఈ ఉత్పాదనల విషయంలో ప్రజల్లో ఎలాంటి అవగాహన లేకపోవడం వల్ల కూడా ఈ తరహా అనర్థాలు చోటు చేసుకుంటున్నాయి. ఉదాహరణకు 'స్వాభావికమైన, ప్రకృతిసిద్ధమైన (నేచురల్)' వంటి మాటలు ఉపయోగించినప్పుడు అవేవీ ప్రమాదకరం కానివిగా భావిస్తూ చాలామంది ప్రమాదకరమైన సింథసైడ్ రసాయనాలనూ విచ్చలవిడిగా వాడుతున్నారు.

వసతులన్నీ హాస్పిటల్స్ లోనే...



డాక్టర్ ఎం.ఎస్.ఎస్. ముఖర్జీ
సీనియర్ కార్డియాలజిస్ట్

బ్యూటీ చికిత్సలు తీసుకునే సమయంలో అది పెద్ద హాస్పిటల్ అయి ఉండటం, ఎమర్జెన్సీ సౌకర్యాలూ కలిగి ఉండేలా చూసుకోవడం ముప్పును తప్పిస్తుంది. వాస్తవానికి రక్తంలోకి ఎక్కించే గ్లుటాథియోన్ వంటివి తగిన మోతాదులో ఇచ్చినప్పుడు గుండె పోటు రావడం, గుండె ఆగిపోవడం (కార్డియాక్ అరెస్ట్), అనాఫిలెక్టిక్ షాక్‌కు గురి కావడం వంటి సందర్భాలు చాలా అరుదు. అయితే అన్ని వసతులూ, ఎమర్జెన్సీ సౌకర్యాలు ఉన్న ఆసుపత్రితో తగిన విద్యార్హతలూ, చికిత్స అర్హతలూ కలిగిన డాక్టర్ల ఆధ్వర్యంలో బ్యూటీ చికిత్సలు తీసుకుంటే... ఒకవేళ ఏవైనా రియాక్షన్స్, అనాఫిలెక్టిక్ రియాక్షన్స్ వచ్చినా తక్షణం చికిత్స అందించడం వల్ల ప్రాణాలను కాపాడటానికి అవకాశముంటుంది.

బ్యూటీ చికిత్సల్లో ఎన్నెన్నో రకాలు...

వ్యక్తులు అందంగా కనిపించేందుకు చేసే చికిత్సల్లో పలు రకాలైనవి ఉంటాయి. ఉదాహరణకు...
- పెరుగుతున్న వయసు ఛాయలు చర్మంపై కనిపించకుండా... ముడుతలూ, లోతైన గీతలు కనిపించకుండా చేసేందుకు యాంటీ ఏజింగ్ చికిత్సగా బొటాక్స్ ఇంజెక్షన్లు, ఇతర డర్మల్ ఫిల్లర్స్
- మార్కెట్‌లో యాంటీ ఏజింగ్ మందులు, డీ-టాక్స్ లేదా ఇమ్యూనిటీ బూస్టర్స్‌గా పిలుస్తూ... రక్తనాళం ద్వారా రక్తంలోకి మందును ఎక్కించే గ్లుటాథియోన్, నికొటినెమైడ్ అడినైన్ డైన్యూక్లియోటైడ్ (ఎన్‌ఏడీ+) మందులు
- రక్తంలోని ప్లాస్మాను వేరు చేసి చర్మంలోకి ఎక్కించే పీఆర్‌పీ (ప్లేట్‌లెట్ రిచ్ ప్లాస్మా) థెరపీ, (జుట్టు ఒత్తుగా పెరిగేలా చేసే గ్రోత్ ఫ్యాక్టర్ కాన్సంట్రేట్ (జీఎఫ్‌సీ) చికిత్స, ఎగ్జోసోమ్స్, చర్మాన్ని ఉత్తేజితం చేసే పాలీ డైయాక్సీ రైబో న్యూక్లియోటైడ్ (పీడీఆర్‌ఎన్) వంటి చికిత్సలు
- కొలాజెన్ పెప్టైడ్స్, బయోటిన్, చర్మాన్ని తెల్లగా మార్చే గుట్లాథియోన్ లాంటి పిల్స్‌తో పాటు కొన్ని హార్మోన్ థెరపీలు. ఇవన్నీ ఆహారంలోని సప్లిమెంట్స్ కాగా... వీటిలో కొన్నింటిని నోటి ద్వారా (ఓరల్‌గా) ఇస్తారు
- ఇక పైపూత లేపనాలు (టాపికల్)గా వాడే పెప్టైడులూ, రెటినాయిడ్స్ ఉండే క్రీములు... ఇవి సౌందర్య ఔషధ రూపాల్లో ఇస్తుండటం వల్ల వీటిని 'కాస్మస్యూటికల్స్'గానూ చెబుతారు.

మన దేశంలో అనుమతి ఉన్నవి కొన్నే...

మన దేశంలో ఇలాంటి మందులకు అనుమతి ఇచ్చే అత్యున్నత అథారిటీ 'సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ – సీడీఎస్‌సీఓ) అనే సంస్థ. దీనితో పాటు అమెరికన్ సంస్థ ఎఫ్‌డీఏ అనుమతించిన వాటిని మనదేశంలోనూ అనుమతిస్తుంటారు. వాటిల్లో కొన్నింటికే అనుమతులున్నాయి
- ఉదాహరణకు రక్తంలోకి ఎక్కించే గ్లుటాథియోన్, హై-డోస్ విటమిన్ సి, ఎన్ఏడీ+ లేదా మరికొన్ని మిశ్రమ మందులు (కాక్‌టెయిల్స్)కు పై సంస్థల అనుమతి లేదు
- చర్మంలో ఉండే మూడు పొరల్లో మధ్యపొరపై పనిచేసే మరికొన్ని చికిత్సలను 'ఎక్సోజోమ్ బేస్‌డ్' చికిత్సలు అంటారు. వీటితో పాటు స్టెమ్‌సెల్ థెరపీల వంటి వాటిని శిక్షణ పొందిన క్వాలిఫైడ్ నిపుణులు అందిస్తేనే సురక్షితం.

ప్రమాదాలూ / అనర్థాలు ఎప్పుడంటే...

ముందుగా చెప్పిన ప్రకారం... అత్యంత సుశిక్షితులూ, అన్ని విధాలా తగిన విద్యార్హతలు ఉన్న డర్మటాలజిస్టుల వంటి నిపుణులు మాత్రమే ఈ చికిత్సలను అందించాల్సిన నేపథ్యంలో ప్రస్తుతం చాలాచోట్ల అనధికారిక సెలూన్లు, స్పాలు ఇంకా చెప్పాలంటే కొన్నిచోట్ల ఇళ్లలో కూడా అనధికారికంగా ఈ ఔషధాలనూ, ఇవ్వకూడని సప్లిమెంట్లను ఇస్తున్నారు. పైగా ఇళ్లలో ఇచ్చే ఈ చికిత్సల్లో ఏవైనా దుష్ప్రభావాలు ఎదురైతే... వాటి పర్యవసానాలేమిటీ, వాటిని ఎలా ఎదుర్కోవాలన్న పరిజ్ఞానం అనర్హులైన చికిత్సకులకు ఉండదూ, అలా ఎదుర్కొనేందుకు అవసరమైన వనరులూ ఉండవు. అయినప్పటికీ చాలామంది వీటిని యధేచ్ఛగా ఇస్తున్నారూ... అలాగే అందంపై ఆసక్తి ఉన్న యువతీ యువకులు తీసుకుంటున్నారు.

ఇవీ నమోదైన (డాక్యుమెంటెడ్) ప్రమాదాలు / అనర్థాలు

- అలర్జిక్ రియాక్షన్లు, అనాఫిలాక్సిస్ అనర్థాలు (అదుపు చేయలేని విధంగా చాలా తక్కువ వ్యవధిలో వచ్చే తీవ్రమైన రియాక్షన్లు వీటి ద్వారా ఒక్కోసారి షాక్ కూడా కలిగితే దాన్ని అనాఫిలెక్టిక్ షాక్‌గా కూడా వ్యవహరిస్తారు). ఈ రియాక్షన్లు అరుదుగా ప్రాణాంతకమూ అయ్యే అవకాశాలు లేకపోలేదు
- రక్తంలోకి ఎక్కించే గ్లుటాథియోన్ ఇంజెక్షన్లతో అనాఫిలెక్టిక్ షాక్, అసెప్టిక్ మెనింజైటిస్ (మెదడు, వెన్నుపాములో ఉండే పొరల వాపు) వంటివి చాలా అరుదు. అయితే కొన్నిసార్లు ఇలాంటి రియాక్షన్స్ కనిపించిన దాఖలాలు ఉన్నాయి
- హై-డోస్ విటమిన్ బి కాంప్లెక్స్ ఇచ్చిన కొన్ని సందర్భాల్లో అవి వికటించి, ప్రాణాంతకంగా మారిన సందర్భాలూ ఉన్నాయి. నిజానికి చాలాకాలం నిల్వ చేయడానికి అందులో వాడే ప్రిజర్వేటివ్స్ వల్ల ఇలాంటి రియాక్షన్లు కనిపించాయి
- కొన్ని సందర్భాల్లో బ్యూటీ మందులు వాడాక ఇన్ఫెక్షన్లు, రక్తానికి ఇన్ఫెక్షన్ (సెప్సిస్) కనిపించాయి
- స్టెమ్ సెల్ చికిత్సల్లో కొంతమేరకు కనిపించే ముప్పు (రిస్క్). స్టెమ్‌సెల్స్‌తో చేసే చికిత్సల్లో ఇమ్యూన్ రియాక్షన్స్, ఇన్ఫెక్షన్స్ వచ్చే ముప్పు ఉన్నందున నిజానికి బ్యూటీ చికిత్సల్లో స్టెమ్‌సెల్స్‌కు అనుమతి లేదు.

ప్రజలు తెలుసుకోవలసిన అంశాలు...

- బ్యూటీ చికిత్స అందించేవారికి వాస్తవంగా ఆ అర్హత ఉందా, వారికి తగిన విద్యార్హతలు ఉన్నాయా వంటి అంశాలను అడిగి తెలుసుకోవాలి
- చాలా త్వరగా ప్రభావం చూపుతాయన్న 'క్విక్ ఫిక్స్ మార్కెటింగ్' ప్రచారాలను నమ్మడం సరికాదు. మెల్లగా వచ్చే ప్రభావాలే దీర్ఘకాలం నిలుస్తాయి. ఇవి చాలావరకు నిరపాయకరమని గుర్తించాలి
- ఆ సౌందర్యసాధనాలకూ, ఉత్పాదనలకు ఎఫ్‌డీఏ లేదా సీడీఎస్‌సీవో సంస్థల ఆమోదం ఉందా అని చూడాలి
- గ్లుటాథియోన్ వంటి మందులు ఇచ్చే సమయంలో అది నిరపాయకరమైన మోతాదులోనే ఉందా అని చూడాలి. అంటే వారానికి 600 నుంచి 1200 ఎంజీకి మించి మందు తీసుకోకూడదు. (అనర్థాలు సంభవించిన కొన్ని కేసులను చూసినప్పుడు కొందరు అవసరమైన మోతాదుకు ఐదు రెట్లు ఇచ్చిన దాఖలాలనూ గుర్తించారు)

చివరగా... అందం చాలా ఆకర్షణీయమైదే. అందరూ కోరుకునేదే. అయితే దానికి చెల్లించాల్సిన మూల్యం ప్రాణాలు కాకూడదు. అందంగా ఉండటం కంటే ఆరోగ్యంగా జీవించి ఉండటం ముఖ్యం.



• తల్లితో... అమిర్ ఖాన్

• ఈమె కోసం

నేనున్నానని...

నేడు సమాజంలో ప్రతి ఒక్కరూ సంక్షోభ సమయాలు ఎదుర్కొంటున్నారు. సంక్షోభ సమయంలో 'నీ కోసం నేనున్నానని' ఎవరో ఒకరు నిలవకపోతే బయటపడటం కష్టమవుతోంది. 'రీనాతో విడాకుల తర్వాత తాగుడు అలవాటు లేని నేను తాగుబోతుగా మారాను. సంవత్సరం పాటు లెక్కకు మించి తాగుతూ స్పృహ తప్పేవాణ్ణి. కాని అమ్మ నన్ను కాపాడింది' అని తాజాగా ఒక ఇంటర్వ్యూలో తెలిపాడు ఆమిర్ ఖాన్. అతడు తీసిన 'సితారే జమీన్ పర్' విజయవంతం కావడంతో తన జీవితంలో సవాళ్లను ఎలా అధిగమించాడో పంచుకున్నాడు.

మనిషి ఒంటరితనం అనుభవిస్తున్నప్పుడు, సమస్యతో కొట్టుమిట్టాడుతున్నప్పుడు ఎవరో ఒకరు వచ్చి 'ఇక చాలు... బయటపడు... నిన్ను నువ్వు నిలబెట్టుకో' అని ధైర్యం చెప్పాలి. అలా ధైర్యం చెప్పే మనిషి ప్రతి ఒక్కరి జీవితంలో ఉండాలి. లేదంటే సంక్షోభంలో ఉన్న మనిషి తీసుకునే నిర్ణయాలు అసాధారణం అవుతాయి. నేడు పేపర్ తెరిస్తే హత్యలు, ఆత్మహత్యలు కనపడుతున్నాయి. సాటి మనిషి నుంచి సరైన సహాయం లేకపోవడం వల్లే ఇలాంటి దుర్ఘటనలు. స్వీయ విధ్వంసం లేకుండా జీవితాన్ని నిలబెట్టుకోవడం నేడు పెద్ద సవాలుగా ఉంది. ఇలాంటి స్థితి సెలబ్రిటీలకు కూడా ఉంటుంది. కాని వారు ఎలా బయటపడ్డారో తెలిస్తే సాధారణ వ్యక్తులకు స్ఫూర్తి అందవచ్చు. తాజాగా 'సితారే జమీన్ పర్' సినిమాతో విజయం అందుకున్న ఆమిర్ ఖాన్ ఆ సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఇంటర్వ్యూలు ఇస్తూ తన జీవిత విశేషాలు చెప్పుకుంటూ వస్తున్నాడు. వాటిలో ఒకటి తన మొదటి విడాకుల సమయంలో ఎదురైన కుంగుబాటు. 'మా అమ్మ హెచ్చరికతో నేను కోలుకున్నాను' అంటున్నాడు.

తాగుబోతుగా మారాను

ఆమిర్ ఖాన్ కెరీర్‌లో ఎదగక ముందే రీనా దత్తాను 1986లో రహస్య పెళ్లి చేసుకున్నాడు. ఇది 'సఖి' సినిమాలో జరిగినట్టుగానే జరిగింది. అయితే ఆ తర్వాత ఇరు కుటుంబాలూ మెల్లగా వారిని యాక్సెప్ట్ చేశాయి. అయితే 2000 సంవత్సరం నాటికి వీరి అనుబంధంలో పగుళ్లు వచ్చాయి. అదే సంవత్సరం రీనా పిల్లల్ని తీసుకుని సమీపంలోని ఫ్లాట్‌లోకి మారిపోయింది. ఆ తర్వాత ఏం జరిగిందో ఆమిర్ ఇలా చెప్పాడు–

'రీనా వెళ్లిన రోజు రాత్రి నేను ఇంట్లో ఒక్కణ్ణే ఉన్నాను. పనివాళ్లు లేరు. మా డ్రైవర్‌ని ఆమెకు, పిల్లలకు తోడు ఇచ్చి పంపాను. నాకు ఏం చేయాలో పాలుపోలేదు. అప్పటికి నేను ఆల్కహాల్ ముట్టలేదు– ఒకటి రెండుసార్లు సినిమా షూటింగ్‌లో భాగంగా తప్ప. అయితే స్నేహితుల కోసం మా ఇంట్లో ఆల్కహాల్ ఉండేది. ఆ రోజు రాత్రి బాటిల్ తాగి స్పృహ తప్పి పడిపోయాను. అప్పటి నుంచి రోజూ తాగుతూనే ఉండేవాణ్ణి. నాకు నిద్ర వచ్చేది కాదు. తాగి తాగి స్పృహ తప్పేవాణ్ణి అంతే. ప్రతి శనివారం పిల్లలు వచ్చేవారు. రెండు వారాలకు ఒకసారి రెండు రోజులు నాతో ఉండేవారు. ఆ రోజుల కోసం ఎదురుచూసే వాణ్ణి. అప్పుడు మాత్రం తాగేవాణ్ణి కాదు. ఆ సమయంలో నేను సినిమాలు చేయలేదు. ఇంట్లో నుంచి బయటకు రాలేదు. సినిమా పరిశ్రమలో కేవలం ఇద్దరు ముగ్గురే నా పరిస్థితి విని చూడటానికి వచ్చారు. వారిలో జూహీ చావ్లా, సల్మాన్ ఖాన్, అనిల్ కపూర్ ఉన్నారు. ఇక ఇలాగే ఉండిపోతానేమో అనుకున్నాను' అన్నాడతను.



• మొదటి భార్య రీనాతో...

తల్లి చెప్పిన మాట

ఆమిర్ తండ్రి తాహిర్ హుసేన్ ఒకప్పటి ప్రసిద్ధ నిర్మాత. తల్లి జీనత్ గృహిణి. తండ్రి 2010లో మరణించాడు. తల్లి ముంబైలోని మరో ఇంట్లో కుమార్తెలతో ఉంటోంది. ఆమిర్ జీవితంలో ఏం జరుగుతున్నదో ఆమెకు తెలుసు. కాని ఆమిర్‌ను ఎలా దారికి తేవాలో తెలియదు. ఆ సమయంలో ఏం జరిగిందో ఆమిర్ ఇలా తెలియచేశాడు. 'నేను డిప్రెషన్‌లో వ్యాయామం వదిలేశాను. ఏం తింటున్నానో ఏం తినడం లేదో తెలియదు. అప్పటికి ఏడాదిన్నర అయ్యింది నేను షూటింగ్ చేసి. ఒకరోజు ఉదయాన్నే మా అమ్మ ఫోన్ చేసింది. పేపర్‌లో నీ ఫొటో రాణి ముఖర్జీతో వచ్చింది చూడు అంది. నా ఫొటో రాణిముఖర్జీతో ఎందుకు వచ్చింది అని పేపర్ చూశాను. ఆ రోజుల్లో చాలా లావుగా ఉండే ఒక యాక్టర్‌తో రాణి ముఖర్జీ ఫొటో ఉంది. నేను తిరిగి అమ్మకు కాల్ చేశాను– నీ ఫొటో కూడా అలా చూస్తానేమో నని బెంగగా ఉందిరా అంది. వెంటనే నాకు షాక్ తగిలింది. సాధారణంగా అమ్మలు తమ పిల్లల్ని ఎంత లావుగా ఉన్నా చిక్కిపోయాడనే అంటూ ఉంటారు. ఇక్కడ మా అమ్మ మాత్రం నేను లావుగా అయిపోతున్నానని బాధ పడుతోంది. అమ్మ ఇలా బాధపడటం నా అరాచకానికి అంతిమస్థాయి అనిపించింది. అంతే. ఆ రోజే నిర్ణయం తీసుకున్నాను... మళ్లీ పూర్వపు మనిషి కావాలని. అలా మా అమ్మ నన్ను నిలబెట్టింది' అన్నాడు.

ఆమిర్, రీనా 2002లో విడాకులు తీసుకున్నారు.

• కిచెన్ టిప్

➡ గోరువెచ్చని నీటిలో అరస్పూను వంటసోడా, స్పూను వెనిగర్, స్పూను వాషింగ్ మెషిన్ లిక్విడ్, స్పూను కంఫర్ట్ వేసి చక్కగా కలపాలి. ఈ నీటిలో ఒక వస్త్రాన్ని ముంచి పిండి, సోఫా, పరుపులను తుడిస్తే దుమ్ము ధూళీ, దుర్వాసన పోతుంది. ఈ మిశ్రమం ఉంటే ఎటువంటి ఎలక్ట్రానిక్ క్లీనర్స్ అవసరం ఉండదు.



➡ గ్లాసు వేడినీళ్లలో టీస్పూను సర్ఫ్, పావు టీస్పూను పసుపు వేసి బంగారు ఆభరణాలను నానబెట్టాలి. పదినిమిషాలు నానాక నగలను టూత్‌బ్రష్‌తో రుద్ది కడిగితే కొత్తవాటిలా మెరుస్తాయి.

బులియన్

జూలై 3న ముగింపు రూ.లలో
(బంగారం 10 గ్రా.: వెండి కిలో)

హైదరాబాద్	
బంగారం (24 క్యారెట్లు)	98,110
బంగారం (22 క్యారెట్లు)	91,987
వెండి	1,09,000
విజయవాడ	
బంగారం (24 క్యారెట్లు)	1,00,580
బంగారం (22 క్యారెట్లు)	91,050
వెండి	1,09,900
విశాఖపట్నం	
బంగారం (24 క్యారెట్లు)	99,330
బంగారం (22 క్యారెట్లు)	91,050
వెండి	1,21,000
రాజమండ్రి	
బంగారం (24 క్యారెట్లు)	1,00,580
బంగారం (22 క్యారెట్లు)	93,780
వెండి	1,09,900
ప్రొద్దుటూరు	
బంగారం (24 క్యారెట్లు)	97,750
బంగారం (22 క్యారెట్లు)	89,930
వెండి	1,08,000
చెన్నై	
బంగారం (24 క్యారెట్లు)	99,330
బంగారం (22 క్యారెట్లు)	91,050
వెండి	1,21,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

• సోషల్ మీడియా

ప్రధాని మెచ్చిన రొట్టె!

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో కర్నాటకలోని కలబుర్గి రొట్టెల గురించి ప్రస్తావించడం ఒక విశేషం అయితే, కొన్ని గంటల వ్యవధిలోనే కలబుర్గి రొట్టెల ఉత్పత్తి సహకార సంఘానికి 60కి పైగా అమెజాన్ ఆర్డర్లు రావడం మరో విశేషం. కలబుర్గి జిల్లాలోని వందలాది మహిళలకు ఈ సంఘం ఉపాధి కల్పిస్తోంది. జిల్లాలోని వివిధ గ్రామాల మహిళల నుంచి రొట్టెలను సేకరించి ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా విక్రయిస్తుంటుంది.

'కలబుర్గి రొట్టెల గురించి ప్రధానమంత్రి ప్రస్తావించడం వల్ల ఎంతోమంది పేద మహిళలకు మేలు జరుగుతోంది. ఒకప్పుడు మేమందరం ఇంటిపనులకే పరిమితమయ్యేవాళ్లం. రొట్టెల తయారీ ద్వారా వ్యాపారంలోకి అడుగుపెట్టాం' అంటుంది కొట్నూరు గ్రామంలోని 'నంది బసవేశ్వర రొట్టి కేంద్ర'కు చెందిన నింగమ్మ.



'కలబుర్గి రొట్టెల గురించి ప్రధాని మాట్లాడడం చాలా సంతోషంగా అనిపించింది. దీని వల్ల మా రొట్టెలకు దేశవ్యాప్తంగా గుర్తింపు లభించింది' అంటుంది చిట్టాపూర్ గ్రామానికి చెందిన శరణమ్మ. ఆమె 'మాతా మల్లమ్మ రోటీ కేంద్ర' నిర్వాహకురాలు.

ఫ్యాషన్

పర్స్ వడ్డాణం









ఎంబ్రాయిడరీ చేసిన మ్యాచింగ్ బెల్ట్‌లు డ్రెస్‌ను అందంగా చూపుతాయి. దీంతో వడ్డాణాల స్థానంలో రకరకాల మోడల్స్‌లో ఉన్న ఫ్యాబ్రిక్ బెల్ట్‌లు అందుబాటులోకి వచ్చాయి. ఈ మోడల్స్ అంతటితో ఆగిపోకుండా మరింత ఉపయుక్తంగా, అందంగా పర్స్ బెల్ట్‌లను డిజైన్ చేస్తున్నారు డిజైనర్లు. శారీ, లెహంగా, ఏ డ్రెస్ అయినా అదే మెటీరియల్‌తో డిజైన్ చేసే పర్సుల బెల్ట్‌లు అదీ మ్యాచింగ్‌తో వాడటం వేడుకలలోనూ హైలైట్ అవుతున్నాయి.

ముస్తాబు పూర్తయ్యాక వేడుకకు వెళ్లే ముందు ఫోన్, డబ్బులు పెట్టుకోవడానికి పొట్లి బ్యాగ్స్, క్లచెస్.. వంటివి వెతుకుతుంటారు. అవి కూడా డ్రెస్‌కి మ్యాచ్ అయ్యేవి ఉంటే బాగుండేది అని కొందరు, అదనంగా వీటిని పట్టుకెళ్లడం కష్టమే అని విసుక్కునే వారూ ఉంటారు. ఈ సమస్యకు పరిష్కారంగా బెల్ట్ పర్సుల మోడళ్లు అందంగా ఆకట్టుకుంటున్నాయి.



టాప్ టు బాటమ్

పొట్లీ, ఇతర హ్యాండ్ బ్యాగ్స్ ధరించే డ్రెస్‌కు మ్యాచ్ అయ్యేలా అదే ఫ్యాబ్రిక్‌తో డిజైన్ చేయడం కూడా స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తుంది. వీటివల్ల విడిగా హ్యాండ్ బ్యాగ్, పర్సులను కొనుగోలు చేయనక్కర్లేదు. ఒకే రంగు, ప్రింటెడ్ ఫ్యాబ్రిక్‌ను ఉపయోగించి డ్రెస్‌తో పాటు బ్యాగ్‌నూ రూపొందించుకోవచ్చు. వేడుకలలోనే కాదు క్యాజువల్‌గానూ కలర్‌ఫుల్‌గా వెలిగిపోవచ్చు.

నడుముకు పర్స్

ఎంబ్రాయిడరీ చేసిన ఫ్యాబ్రిక్‌తో బెల్ట్. దానికి జత చేసిన పర్స్ ఈ బెల్ట్ స్పెషల్. లెహంగా, శారీ, డ్రెస్ ఏదైనా అదే ఫ్యాబ్రిక్‌తో డిజైన్ చేయడం వల్ల ప్రత్యేకంగా కనిపిస్తుంటాయి. లేసులు, టాజిల్స్, పూసలు, స్టోన్స్... ఈ పర్సులకు జత చేయడం అదనపు ఆకర్షణ.

సాక్షి
వరంగల్
శుక్రవారం । 4 । జూలై । 2025



అన్నదాతల అగచాట్లు..
దుగ్గొండి మండలంలో గురువారం యూరియా కోసం రైతులు ఎగబడ్డారు. గంటల తరబడి క్యూలో బారులుదీరి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. - 4లో▸



భూ కేటాయింపు వెనక్కి తీసుకోవాలి..
ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి భూములు కేటాయిస్తూ కేయూ పాలకమండలి చేసిన ఆమోదాన్ని వెనక్కి తీసుకోవాలని విద్యార్థి సంఘాల బాధ్యులు డిమాండ్ చేశారు. - 4లో▸

గరిష్టం/కనిష్టం
$31^0/24^0$

వాతావరణం
జిల్లాలో ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉంటుంది. మధ్యాహ్నం వేళ సాధారణంగా ఉంటుంది. సాయంత్రం సమయంలో చిరు జల్లులు కురిసే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



దుగ్గొండి: గ్రామాల్లో బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు) ఓటర్ల నమోదు, చనిపోయిన ఓటర్ల తొలగింపు, తప్పులు సరిచేయడం వంటి వాటిపై విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి అన్నారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన బీఎల్‌ఓల ఒకరోజు శిక్షణ శిబిరంలో ఆమె మాట్లాడా రు. ఓటర్ల నమోదు కోసం అందించే దరఖాస్తులు, తప్పులు సరిచేసుకోవడం , చిరునామా మార్చుకోవడం వంటి విషయాలపై వివరించారు. గ్రామాలలో 18 ఏళ్లు నిండిన యువతీ యువకులను ఓటర్లుగా నమోదు చేయించాల్సిన బాధ్యత బీఎల్‌ఓలదేనని గుర్తు చేశారు. ఎన్నికల వేళ బీఎల్‌ఓలు రాజకీయాలకు అతీ తంగా వ్యవహరించాలని సూచించారు. తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, డీటీ ఉమ, ఆర్‌ఐలు రాంబాబు, మల్లయ్య, రెవెన్యూ సిబ్బంది, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

రోగనిర్ధారణ పరీక్షల లక్ష్యాన్ని అధిగమించాలి



న్యూశాయంపేట: రోగ నిర్ధారణ పరీక్షల లక్ష్యాన్ని అధిగమించాలని భారత ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి అరుంధతి పట్నాయక్ అన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్‌పై గురువారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా నుంచి కలెక్టర్ డాక్టర్ సత్యశారద పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో 8రకాల వ్యాధులకు సంబంధించి 2,04,979 మంది రోగులు ఉన్నారని తెలిపారు.వారిలో 3,794 మందికి జూన్ 3 నుంచి రెండో విడత టీబీ, 8 రకాల వ్యాధుల నిర్మూలనకు వైద్య, ఆరోగ్య శాఖ కృషిచేస్తోందని తెలిపారు. టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె వివరించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఎంహెచ్‌ఓ సాంబశివరావు, అధికారులు పాల్గొన్నారు.

నేడు శ్రీరుద్రేశ్వరస్వామికి శతఘటాభిషేకం

హన్మకొండ కల్చరల్: వేయిస్తంభాల దేవాలయంలో శుక్రవారం ఉదయం శ్రీరుద్రేశ్వరస్వామి వారికి శతఘటాభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ ధరణికోట అనిల్‌కుమార్, ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో వర్షాలు కురవాలని, పాడిపంటల సమృద్ధి పండాలని, భూగర్భజలాలు నిండుగా ఉండాలనే సంకల్పంతో రుష్యశృంగపూజ 60వారుణానువాకా లుతో శ్రీ రుద్రేశ్వరుడికి శతఘటాభిషేకం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాల వితరణ ఉంటుందని తెలిపారు.

పిచ్చికుక్క దాడిలో ముగ్గురికి గాయాలు

ఖానాపురం: పిచ్చికుక్క దాడిలో ముగ్గురికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన శ్రీరాములు, స్రవంతి, సురేశ్ తమ ఇళ్లలో పనులు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో పిచ్చికుక్క వారిపై దాడిచేసి గాయపర్చింది. దీంతో మండల కేంద్రంలోని పీహెచ్‌సీకి వెళ్లి వైద్యచికిత్స చేయించుకున్నారు.

నిధులు విడుదల చేయాలని లేఖ!

కాళేశ్వరం: కాళేశ్వరాలయ అభివృద్ధికి రూ. 200కోట్ల నిధులు విడుదల చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు లేఖ రాసినట్లు ఆలయవర్గాల ద్వారా తెలిసింది. కాళేశ్వరంలో మే 15నుంచి 26వరకు సరస్వతీ నది పుష్కరాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ పుష్కరాల మొదటి రోజు ప్రారంభ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాళేశ్వరాలయం అభివృద్ధికి రూ.200కోట్లు మంజూరు చేస్తానని సీఎం సభాముఖంగా హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. 2027 జూలైలో జరిగే గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని ఇటీవల మంత్రి శ్రీధర్‌బాబు కాళేశ్వరాలయ అభివృద్ధికి రూ. 200కోట్ల నిధులు విడుదల చేయాలని లేఖ రాసినట్లు తెలిసింది. త్వరలో నిధులు విడుదలు అవుతాయని ఆలయ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే గోదావరి తీరం నుంచి ఆలయ పరిసరాల్లో భూసేకరణపై పలు సర్వేనంబర్ల వారీగా సర్వే కూడా చేపట్టారు. అభివృద్ధి పనుల్లో ముఖ్యంగా రోడ్ల విస్తరణ, శాశ్వత నిర్మాణాలు చేపట్టనున్నారు.

ఫార్మర్ ఐడీ తప్పనిసరి

రైతులకు 11 నంబర్ల యూనిక్ కోడ్ కేటాయింపు

- క్లస్టర్ల వారీగా యాప్‌లో నమోదు చేస్తున్న ఏఈఓలు
- గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టిన వ్యవసాయ శాఖ
- రిజిస్ట్రేషన్‌లో నెక్కొండ మండలం ముందంజ



నెక్కొండలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న రైతులు

నెక్కొండ: వ్యవసాయ రంగాన్ని డిజిటలైజేషన్ చేయాలనే లక్ష్యంలో భాగంగా రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి అగ్రిస్టాక్ తెలంగాణ ఫార్మర్ ఈ రిజిస్ట్రీలో రైతుల భూముల వివరాలను నమోదు చేస్తోంది. పథకాల అమలుకు ప్రతీ రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ (ఎఫ్‌ఆర్) చేయించుకోవాలని వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తున్నారు. మే 5 నుంచి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ కొనసాగుతోంది. వ్యవసాయశాఖ సిబ్బంది తమ క్లస్టర్ల పరిధిలో ఫార్మర్ రిజిస్ట్రేషన్‌కు శ్రీకారం చుట్టింది. కాగా, నమోదు ప్రక్రియలో జిల్లాలోనే నెక్కొండ మండలం ముందంజలో ఉంది.

పీఎం కిసాన్ అందాలంటే..

రైతుల భూములకు సంబంధించిన వివరాలతో కూడిన సమాచారాన్ని పొందుపరచనున్నారు. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరాలను రైతు ఆధార్‌కార్డుకు అనుసంధానం చేసిన ఫార్మర్ ఐడీని కేటాయిస్తారు. పీఎం కిసాన్ లబ్ధిదారులు తదుపరి విడత లబ్ధి పొందేందుకు ప్రామాణికంగా ఫార్మ రిజిస్ట్రేషన్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. ఫార్మర్ ఐడీని పొందుటకు ఆధార్‌కు లింక్ చేసిన మొబైల్ నంబర్‌ను తీసుకొని సమీపంలోని వ్యవసాయ విస్తీర్ణాధికారిని సంప్రదించాలి.

యాప్‌లో సాంకేతిక సమస్య..

జిల్లాలో మొత్తం 1,58,177 మంది రైతులు ఉన్నారు. ఇప్పటి వరకు 58,149 (36.76 శాతం) మంది రైతుల వివరాలను ఏఈఓలు యాప్‌లో నమోదు చేశారు. క్లస్టర్ల పరిధిలోని గ్రామాల వారీగా ఏఈఓలు ప్రతి రోజు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తూ రైతుల వివరాలను సేకరిస్తున్నారు. రైతు ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకంలోని భూముల వివరాలు, యాప్‌లో నమోదు చేయగానే 11 నంబర్ల ప్రత్యేక యానిక్ కోడ్ కేటాయిస్తున్నారు. అయితే యాప్‌లో నెలకొన్న సాంకేతిక సమస్యలతో రైతుల వివరాలను నమోదు చేసేందుకు ఏఈఓలు పడరాని పాట్లు పడుతున్నారు. రైతులకు చెందిన భూముల సమాచారం యాప్‌లో కనిపించకపోవడంతో వివరాలను నమోదు చేసే ప్రక్రియలో జాప్యం అవుతోంది. అదేవిధంగా రైతుల సెల్‌ఫోన్లలో ఓటీపీ నంబర్ రాకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. ఆధార్‌కు లింక్ చేసిన ఫోన్ నంబర్లను రైతులు వాడకపోవడంతో ఇబ్బందులు వస్తున్నాయని ఏఈఓలు పేర్కొంటున్నారు.

జిల్లాలో రెండు వ్యవసాయ డివిజన్లు..

జిల్లాలో నర్సంపేట, వర్ధన్నపేట వ్యవసాయ డివిజన్లు ఉన్నాయి. మొత్తం క్లస్టర్ల సంఖ్య 53. జిల్లాలో సాగు భూమి విస్తీర్ణం 2.60 లక్షల ఎకరాలు. రైతుల 1,58,177 మంది ఉన్నారు.

జిల్లాలో రైతులు, రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతుల వివరాలు..

మండలం	రైతులు	రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు
నెక్కొండ	14,894	7,551
వర్ధన్నపేట	14,015	6,264
సంగెం	14,996	6,393
నర్సంపేట	12,003	4,457
వరంగల్	2,061	747
రాయపర్తి	19,360	6,932
పర్వతగిరి	14,341	5,116
చెన్నారావుపేట	11,417	3,813
గీసుకొండ	13,343	4,351
ఖిలా వరంగల్	5,183	1,689
దుగ్గొండి	14,405	4,677
నల్లబెల్లి	1,3459	3,912
ఖానాపురం	8,700	2,247
మొత్తం	1,58,177	58,149

నమోదు ప్రక్రియ కొనసాగుతోంది..



జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. క్లస్టర్ల వారీగా ఏఈఓలు అన్ని గ్రామాల్లో యాప్‌లో నమోదు చేస్తున్నారు. గడువుకు ముందే రైతులందరి వివరాలను నమోదు చేయాలనే లక్ష్యంతో ఏఈఓలు పనిచేస్తున్నారు. కొన్ని సాంకేతిక కారణాలతో వివరాల నమోదులో జాప్యం ఏర్పడుతోంది.
- కె.అనురాధ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి


గురిజాలలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట రూరల్: గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట మండలంలోని మహేశ్వరం నుంచి కోనాపురం ప్రధాన రహదారి గురిజాల వద్ద రూ.3.20 కోట్లతో వంతెన నిర్మాణ పనులు, గురిజాల నుంచి కోనాపురం వరకు రూ.3.10 కోట్లతో బీటీ రోడ్డు, ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి చింతగడ్డతండాకు రూ.60 లక్షలతో బీటీ రోడ్డు, ఇటుకాలపల్లి 365 జాతీయ రహదారి నుంచి మేడపల్లి వరకు రూ.6 కోట్లతో బీటీ నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు తొలుత బీటీ రోడ్ల నిర్మాణాలను చేపట్టనున్నట్లు తెలిపారు. వీలైనంత త్వరగా పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి


పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు

గీసుకొండ: పరకాల నియోజకవర్గంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీఎస్జీఓ అనుబంధ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ బాధ్యులు కోరారు. ఈ మేరకు గురువారం వారు హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. తమకు రెండు యాప్‌లను ఇచ్చి సమాచారం సేకరించాలని ప్రభుత్వం ఆదేశించిందని, గ్రామాల్లో సరిగా ఇంటర్నెట్ లేకపోవడంతో తమ సమయం వివరాల నమోదుకే సరిపోతోందని పేర్కొన్నారు. ఫొటో క్యాప్చర్‌ను తీసివేయాలని, ఐసీడీఎస్‌కు సంబంధించిన బాధ్యతలు మినహా ఇతర పనులు అప్పగించవద్దని కోరారు. వర్ధన్నపేట, ధర్మారం సెక్టార్లలో పనిచేస్తున్న 21 సెంటర్లతో దూర భారం పెరుగుతోందని వివరించారు. వాటిలో కొన్నింటిని వరంగల్ ప్రాజెక్టులో కలపాలని పేర్కొన్నారు. మొగిలిచర్ల, పోతరాజుపల్లి, బొడ్డుచింతలపల్లి సెంటర్లలో తలుపులు శిథిలమయ్యాయని, దొంగలు సామాన్లను ఎత్తుకెళ్తున్నారని తెలిపారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు మేక అనితాకుమారి, ప్రతినిధులు ఎం.స్వరూపారాణి, కె.లలిత, ఎం .కోమలత, జె.రేణుక, పి.జ్యోతి, కళ, ఇందిర, ప్రమీల, ఎమేలియా ఎమ్మెల్యేను కలిశారు.

విపత్తు నిర్వహణ ప్రణాళికలు రూపొందించాలి

- ఎన్డీఎంఏ జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాశ్


సమావేశంలో మాట్లాడుతున్న ఎన్డీఎంఏ జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాశ్, చిత్రంలో కలెక్టర్, కమిషనర్

న్యూశాయంపేట: ప్రజల భాగస్వామ్యంతోనే సమర్థవంతంగా విపత్తు నిర్వహణ సాధ్యమని జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎన్డీఎంఏ) జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాశ్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్యశారద అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో నావల్ మాట్లాడారు. ప్రతిశాఖ తమదైన ప్రత్యేక విపత్తు నిర్వహణ ప్రణాళికలు రూపొందించడం కీలకమన్నారు. చట్టప్రకారం కొత్తగా పట్టణ విపత్తు నిర్వహణ అథారిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. విపత్తు నిర్వహణలో ఏఐ, డ్రోన్ టెక్నాలజీ ఉపయోగంపై దృష్టి సారించాలని సూచించారు. కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ జిల్లాలో ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. స్థానికుల సహకారంతో ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ముంపు గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించామని, శిథిలావస్థలో ఉన్న ఇళ్లు, పాఠశాలలను గుర్తించినట్లు చెప్పారు. వాటిలో ఉన్నవారిని ముందస్తుగానే ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ బల్దియా ఏర్పాటు చేసిన డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ద్వారా నగరంలో విపత్తులను ఎదుర్కొనేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వరదలు సంభవించినప్పుడు చేపట్టే చర్యలపై ఆయా శాఖల అధికారులు వివరించారు. సమావేశంలో ఎన్డీఎంఏ అండర్ సెక్రటరీ అభిషేక్ బిశ్వాస్, సీనియర్ కన్సల్టెంట్ వసీం ఇక్బాల్, గౌతమ్ కృపా, సంధ్రా, అనుపమా, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌ఓ విజయలక్ష్మి, జెడ్పీ సీఈఓ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహాశాకంబరీ ఏర్పాట్లపై సమీక్ష


సమీక్ష సమావేశంలో పాల్గొన్న అధికారులు

హన్మకొండ కల్చరల్: శ్రీభద్రకాళి దేవాలయంలో నిర్వహిస్తున్న శాకంబరీ ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 10న మహాశాకంబరీగా అమ్మవారు దర్శనమివ్వనున్నారు. ఈ సందర్భంగా గురువారం కార్యాలయంలో ఈఓ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది. ధర్మకర్తలు, మట్వాడ సీఐ గోపి, ట్రాఫిక్ ఎస్సై సాయికిరణ్ పాల్గొని దేవాలయాన్ని పరిశీలించి శాకంబరీ ఉత్సవాలకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. భక్తులకు క్యూలైన్లు, తాగు నీటి వసతి, బాదంమిల్క్, మజ్జిగ పంపిణీ, అదనంగా ప్రసాదాల విక్రయకౌంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు పాలిటెక్నిక్ కళాశాల పక్కన ప్రవేశించి దర్శనం అనంతరం కాపువాడ మీదుగా బయటకు వెళ్లాలని సూచించారు. వనమహోత్సవంలో భాగంగా ఈఓ శేషుభారతి దేవాలయంలో పూలమొక్కలు నాటారు.

చైల్డ్ ట్రాఫికింగ్‌పై కఠిన చర్యలు

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్


పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీ సన్‌ప్రీత్ సింగ్

వరంగల్ క్రైం: చైల్డ్ ట్రాఫికింగ్, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు వివిధ శాఖలతో కలిసి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో చైల్డ్ ట్రాఫికింగ్‌పై అవగాహన కల్పించేందుకు రూపొందించిన పోస్టర్‌ను సీపీ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైల్డ్ ట్రాఫికింగ్ అనేది సమాజాన్ని గాయపరిచే తీవ్రమైన నేరమని, ఇది అమాయక పిల్లల జీవితాలను నాశనం చేస్తుందని వివరించారు. సాధారణంగా పేద పిల్లలను లక్ష్యంగా చేసుకొని ఉద్యోగాలు, చదువు, మంచి జీవితం అనే మాయ మాటలతో నిందితులు మోసగిస్తున్నారన్నారు. తల్లిదండ్రులు పిల్లలను బాలకార్మికులుగా మారకుండా చూడాలని, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా అందిస్తున్న నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాలలకు ఆపద వస్తే డయల్ 100 లేదా సమీప పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో డీసీపీ రవికుమార్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ఇన్‌స్పెక్టర్ జి.శ్యాం కుమార్, జిల్లా చైల్డ్ రైట్స్ అడ్వయిజరీ ఫోరం కన్వీనర్ మండల పరశురాములు, ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మాజీ సభ్యురాలు మంజుల, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత డొల్ల.. కోట్లు గుల్ల

- 'గ్రేటర్'లో ఇష్టారాజ్యంగా రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం
- పనుల్లో నాణ్యతకు తిలోదకాలు.. ప్రజాధనం దుర్వినియోగం
- ముసురుకే రోడ్లన్నీ గుంతలమయం
- మహా నగరవాసులకు తప్పని తిప్పలు


పక్క ఫొటోలోని సీసీ రోడ్డు వరంగల్‌లోని 42 డివిజన్‌లో ఇటీవల నిర్మించినది. ఈ రోడ్డు నిర్మాణ పనులకు సుమారు రూ.65 లక్షలకుపైగా నిధులు వెచ్చించారు. అలాగే గవిచర్ల క్రాస్‌రోడ్డు టీచర్స్ కాలనీలో రోడ్లు వేసిన కొద్ది రోజులకే గుంతలు ఏర్పడిన నీరు నిలిచిన ధ్వంసమవుతున్నాయి.

సాక్షిప్రతినిధి, వరంగల్ :

ఫోకస్ సాక్షి ఫోకస్

వరంగల్ నగరంలో నిర్మించిన రోడ్లు, డ్రెయినేజీలు మూన్నాళ్ల ముచ్చటగా మారుతున్నాయి. స్మార్ట్ సిటీ, అమృత్, మున్సిపల్ నిధులతో చేపట్టిన పనుల్లో నాణ్యత లోపించి ధ్వంసమవుతున్నాయి. ఇటీవల కురిసిన తేలికపాటి చినుకులకే వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రై సిటీలోని రోడ్లు, డ్రెయినేజీలు నోళ్లు తెరిచి ఉన్నాయి. దీంతో కిందకు ప్రవహించే నీరు లోతట్టు కాలనీలకు చేరి కుంటను తలపిస్తున్నాయి. దీంతో కాలనీలకు అనుసంధానమైన రోడ్లన్నీ గుంతలమయమై నగరవాసులకు నరకప్రాయంగా మారాయి. అలాగే మురుగు, చెత్త నగరవాసులకు ఆందోళన కలిగిస్తున్నాయి.

కాంట్రాక్టర్ల సిండికేట్, అధికారుల వత్తాసు..

గ్రేటర్ వరంగల్‌లో పనులు దక్కించుకున్న కొందరు కాంట్రాక్టర్లకు ఇంజనీరింగ్ అధికారులు వత్తాసు పలుకుతుండటంతో రూ.కోట్లు ఖర్చు చేసిన పనులు కొద్దిరోజుల్లోనే దెబ్బతింటున్నాయనే ఆరోపణలున్నాయి. 2015 నుంచి మున్సిపల్ కార్పొరేషన్‌లో పాతుకుపోయిన కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు నిర్వహిస్తున్నారు. 2015–2018 సంవత్సరాల్లో సాగిన కుమ్మక్కు, మాముళ్ల వ్యవహారం అప్పట్లో పెద్ద దుమారం లేపాయి.. ఐదారు నెలల క్రితం కీలక ప్రజాప్రతినిధి కనుసన్నల్లో కాంట్రాక్టర్లు మళ్లీ జట్టుకట్టి పనులు చేస్తున్నారు. ఏడాదిలో వివిధ పద్దుల (స్మార్ట్ సిటీ నిధులు కాకుండా) కింద సుమారు రూ.195 కోట్లతో నగరంలో అంతర్గత రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించారు. ఈ పనులను కొద్ది మంది కాంట్రాక్టర్లు కీలక ప్రజాప్రతినిధుల ఆదేశం, ఇంజనీరింగ్ అధికారుల మద్దతుతో పూర్తి చేశారు. ట్రైసిటీలో చేసిన పనుల్లో చాలాచోట్ల దెబ్బతినడం. తరచూ కాలనీ వాసులు ప్రజావాణిల్లో ఫిర్యాదు చేస్తుండటం వివాదస్పదంగా మారింది. తాజాగా జీడబ్ల్యూఎంసీ కీలక ప్రజాప్రతినిధి అండదండలతో బడా కాంట్రాక్టర్లు రూ.187.24 కోట్ల పనులపై కన్నేసి సిండికేట్ దక్కించుకుంది. కాగా ప్రజాప్రతినిధులు, అధికారుల మద్దతు.. ఎక్సెస్ టెండర్లు, నాసిరకం పనులతో కొందరు కాంట్రాక్టర్లు భారీగా దండుకోగా, కొద్ది రోజులకే దెబ్బతిన్న రోడ్లు, డ్రెయినేజీల ప్రభావం నగరవాసులపై పడుతోంది.

వాళ్లకు పర్సంటేజీలు..

ఇంజనీరింగ్ డీఈ సెక్షన్‌కు 0.25 శాతం, స్థానిక కార్పొరేటర్‌కు 4, ఆపై ప్రజాప్రతినిధికి 4, ఏఈకి 4, డీఈకి 3, ఈఈకి 2, ఎస్‌ఈకి 1 శాతం, ఆడిట్ విభాగం, అకౌంట్స్‌కు తలా 0.50 శాతం.. ఇలా పర్సంటేజీలు చెల్లించాల్సి వస్తోందని గ్రేటర్ పరిధిలో చేపట్టే రోడ్లు, డ్రెయినేజీ తదితర నిర్మాణం పనులు చేసే కాంట్రాక్టర్లు బహిరంగంగా చెబుతున్న పరిస్థితి. ఈ క్రమంలోనే కాంట్రాక్టర్లు రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణాల్లో నాణ్యతకు తిలోదకాలిస్తున్నారన్న చర్చ జరుగుతోంది. మట్టి, కంకర రోడ్లు వేశాకా.. తారు వేసేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విస్మరించి ఒక్కోచోట మట్టిపై నుంచి కంకర పరిచిన సంఘటనలు ఉన్నాయి. దీంతో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలకు రోడ్డుకు రెండు వైపులా ఎక్కడికక్కడ కోతకు గురై రోడ్లకు గండ్లు పడ్డాయి. ఇక సీసీ రోడ్డు నిర్మాణాలైతే అధ్వానంగా మారాయి. గతంలో ఉన్న తారురోడ్డుపైనే సీసీ రోడ్డును వేశారు. మురికి కాల్వలు నిర్మించాల్సి ఉండగా, అవి లేకుండానే సీసీరోడ్డు వేయగా బురద, మురుగు నీరు రోడ్లపైకి, కాలనీల్లోకి చేరుతోందని నగరవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


పై ఫొటో గ్రేటర్ వరంగల్‌లోని రహమత్ నగర్‌లో గల సీసీ రోడ్డుది. ఈ రోడ్డు పనులు చేస్తున్నప్పుడే నాణ్యత లోపించిందంటూ సంబంధిత కాలనీలకు చెందిన కొందరు ప్రజావాణిలో ఫిర్యాదులు చేశారు. ఈ రోడ్డుతో పాటు ఐదు కాలనీల్లో పనులు పూర్తి చేసిన కొద్ది రోజులకే సీసీ రోడ్డు కూలిపోయింది.

మురికి కాల్వలు అస్తవ్యస్తం



రూ.లక్షలు ఖర్చు చేసి డ్రెయినేజీలు నిర్మిస్తున్నా అవి మూణ్నాళ్ల ముచ్చటగా మారుతున్నాయి. నిర్మాణం సమయంలో కాంట్రాక్టర్లపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, సిమెంట్, ఇసుక మోతాదులో వాడకపోవడం వల్ల నాణ్యత లోపిస్తుంది. కాలుతో తన్నితే మురుగు కాల్వలు కూలిపోతున్నాయి. కనీసం వానాకాలం సీజన్ వరద రాకముందే దెబ్బతింటున్నాయి.
- నద్దునూరి నాగరాజు, చింతగట్టు

జిల్లా కోర్టులకు పీపీల నియామకం


వెంకట్రాంనాయక్, వెంకటరమణ

వరంగల్ లీగల్: జిల్లా మొదటి అదనపు కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాది భూక్య వెంకట్రామ్ నాయక్, పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా గంప వెంకటరమణను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ న్యాయ, శాసనశాఖ కార్యదర్శి తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం ఇరువురు పీపీలుగా బాధ్యతలు స్వీకరించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ నిర్మలాగీతాంబ, ఇతర న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిశారు. ములుగు జిల్లా మదనపల్లికి చెందిన సీనియర్ న్యాయవాది భూక్యా వెంకట్రాంనాయక్ 1988 నుంచి న్యాయవాదిగా పనిచేస్తున్నారు. అంతకుముందు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా, జిల్లా కోర్టు జూనియర్ అసిస్టెంట్‌గా, రాష్ట్ర లోకాయుక్తలో సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేశారు. వరంగల్ జిల్లా కేంద్రంలో కోర్టు ఏర్పడిన నాటి నుంచి ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన న్యాయవాది జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కావడం ఇదే తొలిసారి. నగరంలోని మట్టెవాడ ప్రాంతానికి చెందిన గంప వెంకటరమణ 18 ఏళ్లుగా న్యాయవాదిగా పనిచేస్తున్నాడు. వరంగల్ బార్ అసోసియేషన్‌కు మూడు పర్యాయాలు క్రీడా, సాంస్కృతిక కార్యదర్శిగా పనిచేశారు. కాగా, ఇరువురు మూడేళ్ల వరకు బాధ్యతల్లో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పీపీల నియామకంపై పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

క్లుప్తంగా

చోరీకి గురైన వాహనాల అప్పగింత



బాధితుడికి వాహనం అప్పగిస్తున్న అడిషనల్ ట్రాఫిక్ డీసీపీ రాయల ప్రభాకర్

వరంగల్ క్రైం : హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు పకడ్బందీ తనిఖీలతో డిసెంబర్, 2024 నుంచి తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో చోరీకి గురైన పది బైక్‌లను రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు అడిషనల్ ట్రాఫిక్ డీసీపీ రాయల ప్రభాకర్ తెలిపారు. ఇందులో భాగంగా గురువారం మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఓ ద్విచక్రవాహనాన్ని బాధిత యజమానికి అప్పగించినట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు అప్పగించిన పది ద్విచక్రవాహనాల్లో 9 బైక్‌లపై కరీంనగర్, కొండాపూర్, సదాశివపేట, రాజన్న సిరిసిల్ల, ఆకివీడు (ఆంధ్రప్రదేశ్), ధర్మసాగర్, సుబేదారి, గోదావరిఖని, మహబూబాబాద్ పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదైనట్లు, ఒక వాహనం కాటారం (భూపాలపల్లి జిల్లా)కు సంబంధించినట్లు వివరించారు. కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ టి.సత్యనారాయణ, హనుమకొండ ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాము కాటుతో రైతు మృతి

- రాజోలులో ఘటన



వరదయ్య(ఫైల్)

కురవి: పొలంలో పనిచేస్తుండగా పాము కాటు వేయడంతో ఓ రైతు మృతి చెందాడు. ఈ ఘటన గురువారం మండలంలోని రాజోలులో చోటుచేసుకుంది. ఎస్సై గండ్రాతి సతీశ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గోదాసి వరదయ్య(66) తన పొలంలో పనిచేసుకుంటున్న క్రమంలో పాము కాటు వేయడంతో అక్కడి నుంచి ఇంటికొచ్చి తన మనుమడికి విషయం చెప్పాడు. వెంటనే వరదయ్యను మహబూబాబాద్ జనరల్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుమారుడు సైదులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గండ్రాతి సతీశ్ తెలిపారు.

గంజాయి సేవిస్తున్న నలుగురు యువకుల అరెస్ట్

న్యూశాయంపేట : వరంగల్ శివనగర్‌లోని ఓ ఇంట్లో గంజాయి సేవిస్తున్న నలుగురు యువకులను వరంగల్ నార్కోటిక్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. నార్కోటిక్స్ డీఎస్పీ సైదులు కథనం ప్రకారం.. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ట్రోల్ ఫ్రీ నంబర్ 1908కు వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు బుధవారం రాత్రి ఆ ఇంటికి చేరుకున్నారు. గంజాయి సేవిస్తున్న నలుగురు యువకులను అరెస్ట్ చేసిన రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. కాగా, ఆ నలుగురు యువకులు పద్మాక్షి గుట్ట వద్ద షెహర్‌లాల్ అనే వ్యక్తి నుంచి గంజాయి కొనుగోలు చేశారని, అతడిని త్వరలో అరెస్ట్ చేస్తామని డీఎస్పీ గురువారం పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై మొగిలి హెడ్‌కానిస్టేబుల్ సోమలింగం, కానిస్టేబుళ్లు రాజేశ్, విజయ్ పాల్గొన్నారు.

అన్నదాతలకు అర్థమయ్యేలా..!

- పొలంబాట ద్వారా విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన
- రైతులను చైతన్య పరుస్తున్న డీఈ టెక్నికల్, సేఫ్టీ అధికారులు



హనుమకొండ జిల్లా ఉప్పల్‌లో అవగాహన కల్పిస్తున్న హనుమకొండ డీఈ టెక్నికల్ ఎ.విజేందర్ రెడ్డి

హన్మకొండ : విద్యుత్ ప్రమాదాల నివారణపై టీజీ ఎన్పీడీసీఎల్ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా అవగాహన, చైతన్యం కల్పించేందుకు సర్కిల్ కార్యాలయాల్లోని డివిజనల్ ఇంజనీర్లకు అదనంగా సేఫ్టీ అధికారులుగా బాధ్యతలు అప్పగించింది. రైతులు, విద్యుత్ వినియోగదారుల సమస్యలు తెలుసుకోవడంతో పాటు పరిష్కరించేందుకు టీజీ ఎన్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి పొలంబాట కార్యక్రమానికి రూపకల్పన చేశారు. ఈ కార్యక్రమం సత్ఫలితాలిస్తోంది. ఇప్పటి వరకు సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారాలు చూపించిన పొలం బాట.. ఈ సారి ప్రత్యేక లక్ష్యంతో ముందుకెళ్తోంది. ఇందులో భాగంగా సమస్యలు తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కారం చూపుతున్నారు. అంతే కాకుండా విద్యుత్ ప్రమాదాల నివారణే ధ్యేయంగా వినియోగదారులను చైతన్య చేయడంతో పాటు, ప్రమాదాలు తలెత్తే కారణాలను విశ్లేషిస్తూ అధికారులు ముందుకెళ్తున్నారు.

హనుమకొండ జిల్లాలో..

హనుమకొండ జిల్లాలో ఇప్పటి వరకు 523 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలను పరిష్కరించారు. అదే విధంగా 935 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లకు ఎర్తింగ్ సరి చేశారు. తక్కువ ఎత్తులో ఉన్న 297 ట్రాన్స్‌ఫార్మర్ల గద్దెల పునర్నిర్మించారు. 3,153 మధ్య స్తంభాలు నాటారు. తుప్పు పట్టిన 467 స్తంభాలను మార్చారు. రెండేసి విద్యుత్ లైన్లు ఉన్న 286 లైన్లను సరిచేశారు. క్రాసింగ్‌లో లైన్ల మధ్య ఉండాల్సిన దూరాన్ని 170 విద్యుత్ లైన్లలో సరిదిద్దారు. 1,216 వదులు ఉన్న లైన్లను సరి చేశారు. రోడ్ క్రాసింగ్‌లో తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ లైన్లు 185 ప్రాంతాల్లో ఎత్తు పెంచారు.

వరంగల్ జిల్లాలో..

వరంగల్ జిల్లాలో సమస్యాత్మకంగా ఉన్న 487 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను సరి చేశారు. 739 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు ఎర్తింగ్ పునరుద్ధరించారు. 224 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల గద్దెల ఎత్తు పెంచారు. 359 వంగిన పోల్స్, 547 డ్యామేజీ స్తంభాలను మార్చారు. 2,965 మధ్య స్తంభాలు ఏర్పాటు చేశారు. 134 ప్రాంతాల్లో రెండేసి విద్యుత్ లైన్ల ఉన్న స్తంభాలను సరి చేశారు. విద్యుత్ లైన్ల క్రాసింగ్‌లు 348 ప్రాంతాల్లో నిర్దిష్ట ఎత్తుకు సరి చేశారు. వదులు ఉన్న 1,141 విద్యుత్ లైన్లను సరిదిద్దారు. 161 చోట్ల రోడ్డుకు అతి తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ లైన్ల ఎత్తు పెంచారు. ఓ వైపు విద్యుత్ ప్రమాదాల కారకాలను సరిదిద్దుతూనే.. మరో వైపు అవగాహన కల్పిస్తున్నారు. విద్యుత్ జాగ్రత్త పాటించే విధానాలు వివరిస్తున్నారు. విద్యుత్ సమస్యలు గుర్తిస్తే 1912 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు.

పొలంబాట ద్వారా అవగాహన



పొలం బాట ద్వారా రైతులు, వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నాం. విద్యుత్ ప్రమాదాల కారణాలను గుర్తించి సరి చేస్తున్నాం. విద్యుత్ ప్రమాదాల నివారణపై టీజీ ఎన్పీడీసీఎల్ యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించింది. రైతులు, వినియోగదారులు స్వయంగా పనులు చేస్తు ప్రమాదాలకు గురికావొద్దు. నిర్లక్షంతో ప్రాణాలు తీసుకోవద్దు.

- ఎ.విజేందర్ రెడ్డి, డీఈ టెక్నికల్, సేఫ్టీ ఆఫీసర్, హనుమకొండ సర్కిల్

ప్రమాదాలపై సమాచారమివ్వాలి



విద్యుత్ ప్రమాదాలకు ఆస్కారం ఉన్న వాటిని గుర్తించి రైతులు.. అధికారులకు సమాచారం ఇవ్వాలి. తక్కువ ఎత్తులోని విద్యుత్ లైన్లు, తెగిపడిన వైర్లు, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల గద్దెలు, ఇతర ప్రమాదకర అంశాలను గుర్తిస్తే వెంటనే విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకురావాలి.

- ఎ.ఆనందం, డీఈ టెక్నికల్, సేఫ్టీ ఆఫీసర్, వరంగల్ సర్కిల్

బట్టలు విప్పాలనే ఉత్సాహంగా ఉందా.. పార్టీ ఆఫీసుకు వస్తాం

- బావ, బామ్మర్దులకు ఏం కావాలో చూసుకోండి
- అసెంబ్లీలో చర్చ మాత్రమే జరగాలి
- భువనగిరి ఎంపీ చామల హాట్ కామెంట్స్



మీడియాతో మాట్లాడుతున్న ఎంపీ చామల

జనగామ: 'అసెంబ్లీలో మా బట్టలు విప్పుతామంటున్నారు, అక్కడ చర్చ మాత్రమే జరగాలి, మీ పార్టీ(బీఆర్ఎస్)ఆఫీసుకు నాతోపాటు కార్యకర్తలతో కలిసి వచ్చి గుడ్డలు విప్పి చూపిస్తాం, ఏం కావాలో చూసుకోండి' అంటూ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి.. మాజీ మంత్రి హరీశ్‌రావును ఉద్దేశించి హాట్ కామెంట్స్ చేశారు. జనగామ జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో గురువారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించిన ఎంపీ మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని, దీనిని చూసి ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు చెడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై చర్చ కోసం అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేస్తామని పదేపదే చెబుతున్నా, బీఆర్ఎస్ నేతలు సిద్ధంగా లేరన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి హోదాలో రాయలసీమ రతనాల సీమ చేస్తామని, చేపల పులుసు తిని హామీ ఇచ్చి, ఈ రోజు బనకచర్ల బంకను తీసుకువచ్చి, మళ్లీ తెలంగాణ ఉద్యమ సెంటిమెంటును రగిలించేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ ఆఫీసుకు వచ్చి బట్టలు విప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, నీ వు, నీ బామ్మర్ది చూసుకునేందుకు సిద్ధమా అని ఎంపీ.. హరీశ్‌రావు వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు.

ముదురుతున్న విభేదాలు

▶మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ నేత కొండా మురళి గురువారం హైదరాబాద్‌లో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో సమావేశం కొత్త చర్చకు దారి తీసింది. ఈ సందర్భంగా ఆమెకు ఉమ్మడి జిల్లా పార్టీలో జరుగుతున్న అంతర్గత పరిణామాలపై వారు తమ వాదనలతో కూడిన ఒక నివేదికను సమర్పించి కీలకాంశాలపై చర్చించినట్లు పేర్కొనడంపై కూడా పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కాగా నివేదిక సమర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. తాను మంత్రిగా తప్పు చేయలేదన్న సురేఖ...వలస ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన కొండా మురళి, కుమార్తె సుష్మిత పటేల్ పరకాల నుంచి పోటీ చేస్తానన్న వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. తమ కుమార్తె సుష్మిత రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న వార్తలపై స్పందిస్తూ, తన భవిష్యత్తును నిర్మించుకునే హక్కు సుష్మితకు ఉందని కూడా అనడం కొత్త వివాదమేనన్న చర్చ జరుగుతోంది. ఏదేమైనా కాంగ్రెస్ పార్టీలో రాజుకున్న గ్రూపుల పోరు రోజుకో రకంగా మలుపు తిరుగుతుండగా.. రెండు వర్గాల మధ్య సాగుతున్న వర్గపోరు చివరకు ఏమతుందన్న ఉత్కంఠ కేడర్‌లో కనిపిస్తుంది.

అన్నదాతల అగచాట్లు..

- యూరియా కోసం బారులు
- రెండు బస్తాలకు మించి ఇవ్వలేమంటున్న సొసైటీ సీఈఓలు



మందపల్లి పీఏసీఎస్ ఎదుట యూరియా కోసం బారులుదీరిన రైతులు

దుగ్గొండి: వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది. పది రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు పంటలకు ఊపిరి పోశాయి. దీంతో రైతులు పంటలకు వేయడానికి ఎరువుల కోసం చూస్తున్నారు. ఇదే క్రమంలో యూరియా కొరత ఉందని, ఒక రైతుకు నెలకు రెండు బస్తాలు మాత్రమే ఇస్తామని ప్రచారం కావడంతో అన్నదాతలు ఒక్కసారిగా యూరియా కోసం ఎగబడ్డారు. బుధవారం మండలంలోని మందపల్లి, దుగ్గొండి, మహ్మదాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 20 టన్నుల చొప్పున యూరియా వచ్చింది. విషయం తెలుసుకున్న రైతులు గురువారం తెల్లవారుజాము నుంచే గోదాముల వద్ద బారులు తీరారు. అయితే ఒక రైతుకు రెండు బస్తాల యూరియా మాత్రమే ఇవ్వాలని ఉన్నతాధికారులు ఆదేశించారని, అంతకంటే ఒక్కబస్తా కూడా ఎక్కువ ఇచ్చేది లేదని పీఏసీఎస్ సిబ్బంది తెలిపారు. దీంతో చేసేది ఏమీ లేక రైతులు క్యూలో నిలబడి రెండు బస్తాల చొప్పున తీసుకెళ్లారు. పైగా రెండు బస్తాల యూరియా కావాలంటే అరలీటర్ నానో యూరియా లింకు పెట్టి మరీ అమ్మకాలు సాగించారు. కాగా, యూరియా విక్రయ కేంద్రాల వద్ద జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పేరిట ఓ ఆడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. దీనిపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధను వివరణ కోరగా సామాజిక మాధ్యమాల్లో వైరలవుతున్న ఆ ఆడియో తనది కాదని, అది ఫేక్ అన్నారు. రైతులు ఎవరూ ఆందోళన చెందొద్దన్నారు. జిల్లాలో యూరియా నిల్వలు సరిపడా ఉన్నాయని తెలిపారు. యూరియా లేదని, దొరకదనే ప్రచారాన్ని నమ్మి అవసరం లేకున్నా తీసుకోవద్దని సూచించారు. రైతుకు ఎప్పుడు అవసరమైతే అప్పుడు యూరియాను పీఏసీఎస్‌లు, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల్లో తీసుకోవచ్చని ఆమె తెలిపారు.

విద్యుదాఘాతంతో విద్యుత్ కాంట్రాక్టు హెల్పర్ దుర్మరణం



కరుణాకర్ రెడ్డి (ఫైల్)



కరుణాకర్ రెడ్డి మృతదేహంపైపడి రోదిస్తున్న తల్లి పూలమ్మ, భార్య, కుమారుడు

మహబూబాబాద్ రూరల్ : విద్యుత్ సరఫరాలో తలెత్తిన సాంకేతికలోపాన్ని సరిచేసేందుకు వెళ్లిన విద్యుత్ కాంట్రాక్టు (అన్ మ్యాన్డ్) హెల్పర్ విద్యుదాఘాతానికి గురై మృతిచెందాడు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపూసపల్లి గ్రామ శివారులో గురువారం ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికులు, విద్యుత్ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపూసపల్లి గ్రామానికి చెందిన గట్ల కరుణాకర్ రెడ్డి (46) విద్యుత్‌శాఖలో కాంట్రాక్టు (అన్ మ్యాన్డ్) పద్ధతిపై హెల్పర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం స్థానిక రైతులు పలు ప్రాంతాల్లో విద్యుత్ సాంకేతిక సమస్యలు ఉన్నాయని చెప్పడంతో గ్రామ శివారులోగల ఓ వ్యవసాయ బావి వద్దకు వెళ్లి విద్యుత్ మోటారుకు సంబంధించిన స్టార్టర్ వద్ద మరమ్మతులు చేస్తున్నాడు. అంతలోనే ఒక్కసారిగా సర్వీస్ వైరు ఆయనకు తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ విజయేందర్ రెడ్డి, డీఈ విజయ్ కుమార్, ఏడీఈ ప్రశాంత్, రూరల్ ఇన్‌చార్జ్ ఏఈ వెంకటేశ్, మున్సిపాలిటీ ఒకటవ వార్డు మాజీ కౌన్సిలర్ వెన్నం లక్ష్మారెడ్డి, ఇతర సిబ్బంది, ఉద్యోగులు, గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య ప్రియాంక, కుమార్తె శ్రీవల్లి, కుమారుడు సుశాంత్ రెడ్డి ఉన్నారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి పోస్టుమార్టం గదిలో కరుణాకర్ రెడ్డి మృతదేహాన్ని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ సందర్శించి, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

చాలామంచి సేవకుడిని కోల్పోయాం...

కరుణాకర్ రెడ్డి దుర్మరణం విషయం తెలుసుకున్న వెంటనే ఈదులపూసపల్లి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, తండాలవాసులు సంఘటన స్థలానికి వచ్చి ఆయన మృతదేహాన్ని సందర్శించారు. కరుణాకర్ రెడ్డి ఎంతో మంచి సేవకుడని, ఏసమయంలోనైనాసరే కరెంటు సమస్య వచ్చిందని ఫోన్ చేసి చెప్పగానే ఆలస్యం చేయకుండా వచ్చి మరమ్మతులు చేసి వెళ్లిపోయే వాడని కన్నీరుమున్నీరుగా విలపించారు.

విద్యుత్ కార్మికుడికి తీవ్ర గాయాలు..



చికిత్స పొందుతున్న అనిల్

మొగుళ్లపల్లి: విద్యుత్ స్తంభంపై మరమ్మతు చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కరెంట్ సరఫరా కావడంతో ఓ కార్మికుడు కింద పడగా తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన గురువారం మండలంలోని మొట్లపల్లిలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. మొట్లపల్లి గ్రామ ఉపవిద్యుత్ కేంద్రంలో గ్రామానికి చెందిన జన్నె అనిల్ కొన్ని సంవత్సరాలుగా అన్ మ్యాన్డ్ కార్మికుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. రోజుమాదిరిగానే విధి నిర్వహణలో భాగంగా ఎల్సీ తీసుకుని మరమ్మతు చేస్తున్నాడు. కాగా, అదే లైన్ మీద నుంచి కొద్ది దూరంలో 33కేవీ సామర్థ్యం గల మరో లైన్ వెళ్తోంది. ఈ క్రమంలో అనిల్ మరమ్మతు చేస్తున్న లైన్‌కు సంబంధించిన తీగ ప్రమాదవశాత్తు మరో లైన్‌కు చెందిన 33కేవీ తీగకు తాకింది. దీంతో విద్యుత్ సరఫరా జరగడంతో అనిల్ ప్రమాదానికి గురై స్తంభంపై నుంచి పడ్డాడు. గమనించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించి వరంగల్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు.

నాలుగేళ్లుగా నాన్చుడే!

▶మొదటిపేజీ తరువాయి

చేయకపోవడంతో పనులు ప్రారంభం కాలేదు. ఆ స్థలంలో జైలు అభివృద్ధి బోర్డు నుంచి రూ.ఏడు లక్షల నిధులు తీసుకొచ్చి తాత్కాలికంగా రెండు గదుల్లో ఖైదీలకు అన్ని వసతులు కల్పించి సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. 40 మంది ఖైదీలుండే సామర్థ్యమున్న ఈ ఓపెన్ ఎయిర్ జైలులో ప్రస్తుతం 17 మంది ఉన్నారు. 24 గంటలపాటు మొత్తం 45 మంది వరకు షిఫ్టుల వారీగా భద్రతను పర్యవేక్షిస్తూనే ఖైదీలతో ఆయిల్‌పామ్, ఆకు కూరలు సాగు చేయిస్తున్నారు. పాత సెంట్రల్ జైలు ప్రాంగణంలో ఉన్న పెట్రోల్‌బంకులు, నక్కలగుట్ట, హంటర్‌రోడ్డు బ్రిడ్జి వద్ద ఉన్న పెట్రోల్ బంక్‌ల్లో ఈ సత్ప్రవర్తన ఖైదీలతో పని చేయిస్తున్నారు. ఐదారు సంవత్సరాలు శిక్షపడి సత్ప్రవర్తన ఖైదీలుగా గుర్తించిన వారు మాత్రమే మామునూరులో ఓపెన్ ఎయిర్ జైలులో ఉంటున్నారు.

రిమాండ్‌కు తప్పని తిప్పలు..

వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల్లోని సాధారణ శిక్షపడిన ఖైదీలను పరకాల, జనగామ, మహబూబాబాద్ సబ్ జైళ్లకు, తీవ్రమైన నేరాలు, డెకాయిట్స్, అంతర్రాష్ట్ర ఖైదీలు, రెండు నెలల మించి శిక్ష పడిన వారిని ఖమ్మంతో పాటు చర్లపల్లి జైలుకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఫలితంగా నాలుగేళ్లుగా పోలీసులకు రిమాండ్ తిప్పలు తప్పడం లేదు. ఇదీ కొన్ని సందర్భాల్లో ఖైదీలను తీసుకెళ్లేందుకు రోజుల సమయం తీసుకుంటుండడంతో సిబ్బంది అందుబాటులో లేక పోలీస్ స్టేషన్ల పనితీరుపై ప్రభావం చూపెడుతోందని మదనపడుతున్నారు. ఇంకొన్ని సందర్భాల్లో ఖైదీలను జాగ్రత్తగా తీసుకెళ్లడం ఖాకీలకు సవాల్‌గా మారింది. సుదూర ప్రయాణం కావడంతో బిక్కుబిక్కుమంటూనే జైలుకు తీసుకెళ్తుండడం గమనార్హం. అలాగే ములాఖత్ కోసం వచ్చే ఖైదీల బంధువులకు కూడా తిప్పలు తప్పడం లేదు.

అనుమతులిచ్చి పైసా విదల్చని సర్కారు..

దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి ఓపెన్ ఎయిర్ జైలుగా పాత వరంగల్ సెంట్రల్ జైలు ప్రసిద్ధిగాంచింది. 256 ఎకరాల విస్తీర్ణంలో వ్యవసాయ కమతాలతో ఉండేది. 1886లో నిజాం కాలంలో బ్రిటిష్ ఇంజనీర్ల పర్యవేక్షణలో నిర్మాణం జరిగిన ఈ జైలులో స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న చాలామంది సరమయోధులను బంధించి ఉంచారు. అలాగే, ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల నుంచి ఖైదీలను కూడా ఈ సెంట్రల్ జైలుకే తరలించేవారు. 32 రకాల బ్యారక్‌లలో వివిధ రకాలైన కేసుల్లో శిక్ష పడిన వెయ్యి మంది ఖైదీలు ఉండేవారు. దీన్ని 2021 జూన్‌లో నేలమట్టం చేశారు. ఈ స్థలంలో 24 అంతస్తులతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులు చేపట్టారు. అదే సమయంలో వరంగల్ సెంట్రల్ జైలు నిర్మాణం కోసం మామునూరు నాలుగో బెటాలియన్‌కు చెందిన 101 ఎకరాల స్థలం కేటాయించినా అప్పటి ప్రభుత్వం నిర్మాణం కోసం రూ.254 కోట్లకు పరిపాలన సంబంధమైన అనుమతులే ఇచ్చింది తప్ప ఒక్క పైసా కూడా విదల్చకపోవడంతో అసలు సెంట్రల్ జైలు నిర్మాణమే మొదలుకాలేదు.

ఉల్లం'ఘనుల'పై కొరడా

▶మొదటిపేజీ తరువాయి

శాఖాపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని సీరియస్‌గా వార్నింగ్ ఇవ్వడంతో పన్నుల విభాగం, ప్రజారోగ్య విభాగం సిబ్బంది అలజడి మొదలైంది. వ్యాపార, వాణిజ్య సంస్థలను నిర్వహిస్తూ ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉన్న భవనాలపై దృష్టి సారించారు. లైసెన్స్ తీసుకోకుండా అనధికారికంగా వ్యాపారాలు కొనసాగిస్తున్న ఇళ్లపై కొరడా ఝుళిపిస్తున్నారు. పన్నుల సర్దుబాటుతో ఆదాయాన్ని పెంచుకునే దిశగా సర్వశక్తులు ఒడ్డుతున్నారు.

రాబడి కోసం వడబోత

నగర వ్యాప్తంగా 2,25లక్షల అసెస్‌మెంట్లు(ఇళ్లు) నంబర్లు ఉన్నాయి. అందులో 180,261 రెసిడెన్షియల్, మిగిలిన భవనాలు కమర్షియల్ పరిధిలో ఉండగా, ట్రేడ్ లైసెన్స్‌ల విషయానికి వస్తే 27వేలు ఉన్నట్లు బల్దియా రికార్డుల్లో లెక్కలు చూపుతున్నారు. అసలు వాస్తవాలు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. నగరంలో ఆస్తి పన్ను పరిధిలోకి రాకుండా ఉన్న భవనాలు సుమారు 12వేలకు పై చిలుక ఉన్నట్లు అంచనా. అంతేకాక వ్యాపారాలు సాగిస్తూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోకుండా 15వేలకు పై చిలుకు ఉన్నట్లు బల్దియా పన్నుల విభాగం అధికారులు చెబుతున్నారు. అదేవిధంగా లైసెన్స్ కలిగి ఉండి కమర్షియల్‌గా ఆస్తిపన్ను పరిధిలోకి రాని భవనాలు వేలల్లో ఉన్నాయి. కేవలం నిర్మాణం మేరకు ఆస్తి పన్ను చెల్లిస్తూ, ఓపెన్ స్పేస్ (వీఎల్‌టీ) చార్జీలను ఎగ్గొడుతున్న ఇళ్లకు సంబంధించిన స్థలాలు వేలల్లో ఉన్నాయి. ఇవన్నీ ఆస్తి పరిధిలోకి రాకుండాపోతున్నాయి.

ములుగు సర్కిల్‌కు మార్గం సుగమం

▶మొదటిపేజీ తరువాయి

కొత్త పోస్టులు మంజూరు చేస్తేనే సాధ్యం. ప్రభుత్వం, ఆర్థికశాఖ అన్‌యూజుడ్ పోస్టులను రద్దు చేస్తూ కొత్తగా 339 పోస్టులు మంజూరు చేయడంతో ములుగు జిల్లాకు అడ్డంకులు తొలగాయి.

సర్కిల్ ఏర్పాటుపై మంత్రి దృష్టి

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మంత్రి సీతక్క సర్కిల్ ఏర్పాటుపై దృష్టి సారించారు. టీజీ ఎన్పీడీసీఎల్ యాజమాన్యాన్ని ములుగు సర్కిల్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే ములుగు డివిజన్ ఉండగా సర్కిల్ కార్యాలయంతో పాటు కొత్తగా ఏటూరునాగారం, కాటారం డివిజన్, మరో రెండు సబ్ డివిజన్లు ఏర్పాటు కానున్నాయి. వీటి నిర్వహణకు సూపరింటెండెంట్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్లు, ఏడీఈలు, ఏఈలు, సబ్ ఇంజనీర్లు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్లు, ఆఫీస్ సబార్డినేట్లు, వాచ్‌మెన్, స్వీపర్లు అవసరం. అయితే ఇప్పటికే ఏటూరునాగారం డివిజన్ ఉండగా, కాటారంతో పాటు, మరో రెండు సబ్ డివిజన్‌ల ఏర్పాటుకు యాజమాన్యం సన్నాహాలు చేస్తోంది.

భూ కేటాయింపు ఆమోదాన్ని వెనక్కి తీసుకోవాలి


- లేనిపక్షంలో కేయూ స్నాతకోత్సవాన్ని అడ్డుకుంటాం
- వివిధ విద్యార్థి సంఘాల బాధ్యుల డిమాండ్
- రిజిస్ట్రార్ చాంబర్‌లో ఆందోళన



రిజిస్ట్రార్ చాంబర్‌లో బైఠాయించి ఆందోళన చేస్తున్న వివిధ విద్యార్థి సంఘాల బాధ్యులు

కేయూ క్యాంపస్: యంగ్‌ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి కాకతీయ యూనివర్సిటీ భూములు కేటాయిస్తూ యూనివర్సిటీ పాలకమండలి ఆమోదించిందని, ఈ ఆమోదాన్ని వెనక్కి తీసుకోవాలని వివిధ విద్యార్థి సంఘాల బాధ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రిజిస్ట్రార్ చాంబర్‌లో బైఠాయించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీ అధికారులు ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి భూ కేటాయింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో ఈనెల 7న జరిగే స్నాతకోత్సవాన్ని అడ్డుకుంటామన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఓ వర్గాన్ని తయారు చేసుకుని ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను యూనివర్సిటీ భూముల్లోనే నిర్మించేలా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇది సరికాదని, యూనివర్సిటీ బయట ప్రభుత్వ భూముల్లోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించాలని డిమాండ్ చేశారు. కాగా, ఆందోళన సమయంలో రిజిస్ట్రార్ వి.రామచంద్రం చాంబర్‌లోనే ఉన్నారు. రెండు గంటలకుపైగా ఆందోళన కొనసాగడంతో రిజిస్ట్రార్ వద్దకు వివిధ పనుల నిమిత్తం వెళ్లేవారికి అవకాశం లేకుండా పోయింది. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ రామచంద్రం మాట్లాడుతూ స్కూల్ నిర్మాణానికి భూమిని కేటాయిస్తూ పాలకమండలిలో ఆమోదించారని,ఆ నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలంటే మళ్లీ పాలకమండలిలోనే చర్చించాల్సింటుందన్నారు. ఆందోళన సమాచారం అందుకున్న కేయూ సీఐ రవికుమార్, ఎస్సై నవీన్‌కుమార్ ఘటనాస్థలికి చేరుకుని విద్యార్థి సంఘాల బాధ్యులను కేయూ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్కడ కొద్ది సమయం తర్వాత విడిచిపెట్టారు. కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, డీఎస్‌పీ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, కోకన్వీనర్ మున్నా గణేశ్, బీఆర్ఎస్‌వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్, బాధ్యులు వీరస్వామి, వస్తం అనిల్, కొత్తూరు రోహిత్,స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమమకొండ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మర్రి మహేశ్, ఏబీఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మధు, సురేశ్, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్షుడు సాయి, యూనివర్సిటీ కన్వీనర్ అన్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డకు జలకళ..



మేడిగడ్డ బ్యారేజీ గుండా తరలుతున్న వరద నీరు

కాళేశ్వరం: మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రాణహిత నది పరవళ్లు తొక్కుతోంది. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ జలకళ సంతరించుకుంటోంది. జయశంకర్‌భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం మీదుగా ప్రాణహిత నది గోదావరిలో కలుస్తుంది. అక్కడి నుంచి దిగువన మేడిగడ్డ బ్యారేజీకి వరద ప్రవాహం తరలుతోంది. దీంతో బ్యారేజీ వద్ద 77,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా, బ్యారేజీలో మొత్తం 85 గేట్లు ఎత్తి వేయడంతో అవుట్‌ఫ్లో అదే స్థాయిలో విడుదల చేస్తున్నారు. దీంతో కొన్ని రోజులుగా నీరు లేక వెలవెలబోయిన మేడిగడ్డ బ్యారేజీ వరద తాకిడితో జలకళ సంతరించుకుంది.

సమ్మక్క సాగర్ బ్యారేజీలోకి భారీగా వరద నీరు..

కన్నాయిగూడెం: ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం గ్రామం వద్ద గోదావరిపై నిర్మించిన సమ్మక్క సాగర్ బ్యారేజీలోకి భారీగా వరద నీరు చేరుతోంది. వారం రోజుల నుంచి ఎగువన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలతో గోదావరిలోకి భారీగా వరద నీరు చేరడంతో నది నిండుగా ప్రవహిస్తోంది. బుధవారం వరకు 40వేల క్యూసెక్కులతో సాధారణంగా ప్రవహించిన గోదావరి.. గురువారం భారీగా వరద నీరు చేరడంతో 94,500 క్యూసెక్కులతో ప్రవహిస్తోది. దీంతో ఇంజనీరింగ్ అధికారులు బ్యారేజీ వద్ద 59 గేట్లలో 14 గేట్లు ఎత్తి 94,500 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. బ్యారేజీ సామర్థ్యం 6.94టీఎంసీలకు గాను ప్రస్తుతం 3.92టీఎంసీల నీరు ఉంది. బ్యారేజీ నీటి మట్టం 83 మీటర్లకు గాను 79.65 మీటర్ల మట్టం కొనసాగుతోంది. కాగా, దేవాదుల వద్ద ఉన్న చొక్కారావు ఎత్తిపోతల నుంచి రెండు మోటార్ల ద్వారా 494 క్యూసెక్కుల నీరు ఎత్తిపోస్తున్నట్లు డీఈ శరత్ బాబు తెలిపారు.



తీపి వద్దు.. సున్నా ముద్దు

చక్కెర లేని పానీయాల వినియోగం భారత్‌లో క్రమంగా పెరుగుతోంది. కోవిడ్-19 మహమ్మారి తర్వాత ప్రధానంగా పట్టణాలూ, నగరాల్లో ఈ ట్రెండ్ ఊపందుకుంది. గత 5 ఏళ్ల కాలంలో.. భారతీయ నాన్-ఆల్కహాల్ పానీయాల బ్రాండ్లు తక్కువ చక్కెర లేదా చక్కెర లేని డ్రింక్స్‌ను ఎక్కువగా ప్రవేశపెట్టాయి. కేవలం మూడు నెలల్లోనే కోకా-కోలా తయారీ 'షుగర్ ఫ్రీ థమ్సప్ ఎక్స్‌ఫోర్స్' అమ్మకాలు రికార్డు స్థాయిలో 25 లక్షల యూనిట్ కేసులు నమోదుకావడమే ఇందుకు ఒక ఉదాహరణ.

సాక్షి, స్పెషల్ డెస్క్

- తక్కువ చక్కెర, చక్కెర లేని డ్రింక్స్‌కు భారీ డిమాండ్
- 5 ఏళ్లలో చక్కెర రహిత పానీయాలు 142% అధికం
- కొనుగోళ్లను నడిపిస్తున్న పెద్ద నగరాల యూత్
- కోవిడ్ తర్వాత వీటి వినియోగంలో గుర్తించదగిన మార్పు

ప్రముఖ మార్కెట్ పరిశోధన సంస్థ 'మింటెల్ గ్రూప్' రూపొందించిన గ్లోబల్ న్యూ ప్రొడక్ట్స్ గణాంకాల ప్రకారం 2019 జూలై- 2024 జూన్ మధ్య కాలంలో భారతీయ నాన్-ఆల్కహాల్ పానీయాల బ్రాండ్లు తక్కువ చక్కెర లేదా చక్కెర లేని డ్రింక్స్‌ను ఎక్కువగా ప్రవేశపెట్టాయి. దేశంలో తక్కువ చక్కెర, తగ్గించిన చక్కెర పేరుతో విడుదల చేసిన ఉత్పత్తుల సంఖ్య 5 ఏళ్లలో 483% పెరిగింది. చక్కెర రహిత ఉత్పత్తులు 142% అధికం అయ్యాయి. 2024లో అత్యధికంగా సుమారు రూ.750 కోట్ల పానీయాల అమ్మకాలు జరిగాయి. 2023తో పోలిస్తే ఇది దాదాపు రెట్టింపు కావడం గమనార్హం. ముఖ్యంగా మెట్రో నగరాల్లోని వినియోగదారులు ఈ జోరును నడిపిస్తున్నారు. 'చిన్న వయసు వారిలో కూడా ఊబకాయం, మధుమేహం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. శారీరక ఆరోగ్య స్పృహ పెరుగుతోంది' అని మింటెల్ ఇండియా ఫుడ్, డ్రింక్ సీనియర్ అనలిస్ట్ అనామిక బెనర్జీ అన్నారు.

జీరో షుగర్

ప్రపంచంలోనే అతిపెద్ద పానీయాల కంపెనీ అయిన కోకా-కోలాతోపాటు సమీప ప్రత్యర్థి పెప్సికో, అలాగే రిలయన్స్ కంజ్యూమర్ ప్రొడక్ట్స్.. కేలరీలను లెక్కించే కస్టమర్ల కోసం జీరో-షుగర్ వేరియంట్స్‌ను ఆఫర్ ఉన్నాయి. డైట్, కేలరీలు లేని వేరియంట్స్ అయిన కోక్ జీరో, డైట్ కోక్, స్ప్రైట్ జీరో, థమ్సప్ ఎక్స్‌ఫోర్స్ వంటి వాటికి భారత్‌లో డిమాండ్ దూసుకెళుతోందని కోకా-కోలా తెలిపింది. ప్రధానంగా యువతలో వీటి వినియోగం ఎక్కువని వివరించింది. మారుతున్న జీవనశైలి, అందుబాటులో విభిన్న ఉత్పత్తులు ఉండడం ఈ వృద్ధిని నడిపిస్తోందని తెలిపింది.



చక్కెర శాతం, కేలరీల సంఖ్య, ఉపయోగించే స్వీటెనర్ రకాన్ని బట్టి సాధారణ, ఆరోగ్యకర పానీయాల మధ్య వ్యత్యాసం ఉంటుంది. ఇటీవలి కాలంలో కృత్రిమ స్వీటెనర్ల వాడకం పెరగడంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. వీటి ప్రభావం భారతీయులపై ఏ

ఎఫ్ఎస్ఎస్ఏఐ పరిమితులు..

మేరకు ఉందో పరిశీలిస్తామని భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) తెలిపింది. స్టీవియా, ఎసిసల్ఫేమ్ పొటా షియం, అస్పార్టేమ్, సుక్రలోజ్ వంటి నాన్-కెలోరిక్ స్వీటెనర్ల వాడకానికి ఎఫ్ఎస్ఎస్ఏఐ భద్రతా పరిమితులను కూడా నిర్దేశించింది.

ప్రస్తుతానికి నగరాలూ పట్టణాల్లోనే..

ఎలక్ట్రోలైట్స్‌తో కూడిన పానీయం బాడీఆర్మర్ లైట్, స్పోర్ట్స్ డ్రింక్ ఛార్జ్‌డ్‌తోపాటు హానెస్ట్ టీ ఉత్పత్తులను ఇటీవలే కోకా-కోలా అందుబాటులోకి తెచ్చింది. అంతర్జాతీయ మార్కెట్ పరిశోధన సంస్థ 'కాంటార్' అధ్యయనం ప్రకారం చక్కెర లేని పానీయాలను వినియోగించే భారతీయ కుటుంబాల సంఖ్య నాలుగేళ్లలో 78% పెరిగింది. అయితే ఈ ఉత్పత్తులు ఇప్పటికీ నగరాలు, పెద్ద పట్టణాలకే పరిమితమయ్యాయి. ఇవి గ్రామీణ ప్రాంతాలకు చేరుకోవడానికి ఇంకా చాలా కాలం పడుతుందని 'కాంటార్' వరల్డ్ ప్యానెల్ విభాగం మేనేజింగ్ డైరెక్టర్ (దక్షిణాసియా) కె.రామకృష్ణన్ అన్నారు.

మహమ్మారి తర్వాత..

పెప్సికో పానీయాల విక్రయాల్లో గత ఏడాది సెవెనప్, పెప్సి, గాటోరేడ్ వంటి బ్రాండ్ల తక్కువ-చక్కెర, చక్కెర లేని విభాగం ఉత్పత్తుల వాటా పరిమాణం పరంగా 44% ఉంది. ఆఫ్రికా, నేపాల్, శ్రీలంకతో కలిపి.. తక్కువ-చక్కెర, చక్కెర లేని ఉత్పత్తుల అమ్మకాలు సంస్థ మొత్తం పరిమాణంలో 53% వాటాను కలిగి ఉన్నాయని భారత్‌లో పెప్సికో ఉత్పత్తులను తయారు చేస్తున్న వరుణ్ బెవరేజెస్ తెలిపింది. కంపెనీ పోర్ట్‌ఫోలియోలో తక్కువ-కేలరీ, జీరో-షుగర్ ఉత్పత్తులు 50% కంటే ఎక్కువ వాటా కలిగి ఉన్నాయని పెప్సికో ఇండియా ప్రతినిధి ఒకరు తెలిపారు. చక్కెర రహిత, తక్కువ చక్కెర పానీయాల పట్ల వినియోగదారులకు కొంత ఆసక్తి ఉన్నప్పటికీ.. కోవిడ్-19 మహమ్మారి తర్వాత వీటి వినియోగంలో గుర్తించదగిన మార్పు వచ్చిందని వివరించారు. 'కోవిడ్ సమయంలో ఇంటి భోజనానికి, శారీరక శ్రమకు ప్రాధాన్యత పెరిగింది. ఈ నేపథ్యంలో షుగర్ ఫ్రీ ఆధారిత ఉత్పత్తుల తయారీకి మొగ్గ చూపేలా చేసింది' అని తెలిపారు.

పారిశ్రామిక విద్యుత్ కనెక్షన్లు మరింత సులభం

- ఆన్‌లైన్‌లోనే ఆటో ఎస్టిమేషన్
- కొత్తగా అందుబాటులోకి సాఫ్ట్‌వేర్
- దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ



సాక్షి, హైదరాబాద్: పారిశ్రామిక విద్యుత్ కనెక్షన్ల మంజూరీని మరింత సులభతరం చేస్తున్నామని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ ముషారఫ్ ఫారూఖీ తెలిపారు. దీని కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు. దీని ద్వారా సమర్థవంతమైన సేవలు అందుతాయని చెప్పారు. ఆటో ఎస్టిమేట్ పేరుతో రూపొందించిన సాఫ్ట్‌వేర్ వివరాలను గురువారం ఆయన మీడియాకు తెలిపారు. పరిశ్రమల అవసరాల కోసం హైటెన్షన్ సర్వీస్ కోసం దరఖాస్తు చేస్తారని, ఇప్పటి వరకూ వాటిని పరిశీలించి, విచారణ జరపడానికి ఎక్కువ సమయం పట్టేదని పేర్కొన్నారు. కొత్త విధానం వల్ల దరఖాస్తుదారుడి పూర్తి వివరాలు ఎస్ఎస్ఏ యాప్ ద్వారా ఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయానికి చేరుతాయన్నారు. కేంద్రీకృత విధానంలో ప్రధాన కార్యాలయంలోని కమర్షియల్ చీఫ్ ఇంజనీర్ వద్దకు దరఖాస్తుదారుని వివరాలు వస్తాయని చెప్పారు. ఈ సమాచారం చేరగానే అదే ఎస్ఎస్ఏ యాప్ ద్వారానే అవసరమైన ఖర్చులతో కూడిన అంచనా రూపొందుతుందని తెలిపారు. ఎస్టిమేట్ ఆమోదం తర్వాత డిమాండ్ నోటీసు సంబంధిత వినియోగదారుడికి మెయిల్ ద్వారా చేరుతుందని వివరించారు. ఆటో ఎస్టిమేట్ ఆమోదం అయిన విషయాన్ని సంబంధిత విద్యుత్ అధికారులకు పంపుతామన్నారు. సింగిల్ విండో పద్ధతిలో జరిగే ఈ ప్రక్రియ వలన అతి తక్కువ సమయంలో అన్ని అనుమతులు జారీ అవుతాయన్నారు. ఇకపై కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసేవారు తేలికగా విద్యుత్ కనెక్షన్లు పొందవచ్చన్నారు.

ఎఫ్‌డీవో కార్యాలయ ఆస్తులు జప్తు



జన్నారం: మంచిర్యాల జిల్లా జన్నారం ఎఫ్‌డీవో కార్యాలయం ఆస్తులను కోర్టు ఆదేశాల మేరకు సిబ్బంది గురువారం జప్తు చేశారు. అటవీ శాఖ నుంచి తొలగించిన కాంట్రాక్టు ఉద్యోగికి ఉద్యోగమైనా ఇవ్వాలని లేదా పరిహారమైనా చెల్లించాలని కోర్టు ఇచ్చిన ఆదేశాలను ధిక్కరించడంతో.. సిబ్బంది ఫర్నిచర్‌ను జప్తు చేసి తరలించారు. మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట కోర్టు ఫీల్డ్ అధికారి రజిత్‌కుమార్ తెలిపిన వివరాలివి. జన్నారం అటవీ డివిజన్‌లోని తాళ్లపేట రేంజ్‌లో జన్నారం మండలం మహ్మదాబాద్ గ్రామానికి చెందిన దర్శనాల రాజం కాంట్రాక్టు ఉద్యోగిగా విధులు నిర్వర్తించాడు. వివిధ కారణాల వల్ల 2016లో అధికారులు అతన్ని విధుల నుంచి తొలగించారు. దీంతో రాజం 2017లో గోదావరిఖని లేబర్ కోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన కోర్టు రాజంకు.. 2016 సెప్టెంబర్ 1 నుంచి 2021 డిసెంబర్ 6 వరకు వేతనం రూ.15,89,700 చెల్లించాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించినా అమలు చేయలేదు. దీంతో జన్నారం అటవీ డివిజన్ కార్యాలయం, తాళ్లపేట్ రేంజ్ కార్యాలయాల ఫర్నిచర్ జప్తు చేయాలని జూన్‌లో లేబర్ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు లక్సెట్టిపేట కోర్టు ఫీల్డ్ అసిస్టెంట్ రజిత్‌కుమార్, సిబ్బంది మున్సిఫ్‌అలీ, సంధ్యారాణి ఆధ్వర్యంలో కుర్చీలు, టేబుళ్లు, కంప్యూటర్, బీరువాలు, ప్లాస్టిక్ కుర్చీలను వాహనంలో లక్సెట్టిపేట కోర్టుకు తరలించారు.

గౌరవంతోనే మహిళా సాధికారత

- ఇంట్లో, పని ప్రదేశాల్లోనూ మహిళలకు సరైన గౌరవం ఉండాలి
- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి
- న్యాయవ్యవస్థలో పెరుగుతున్న మహిళా భాగస్వామ్యం

జీఎస్ఐసీసీ కార్యక్రమంలో ఏసీజే జస్టిస్ సుజోయ్‌పాల్

సాక్షి, హైదరాబాద్

స్వగృహాలతోపాటు పని ప్రదేశాల్లో మహిళలకు సరైన గౌరవం దక్కినప్పుడే వారు సాధికారత సాధించినట్లు అని హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్ అన్నారు. ఎక్కడ మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవతలు నివసిస్తారని (యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా) మన పెద్దలు చెప్పారని గుర్తుచేశారు. హైకోర్టు జెండర్ సెన్సిటైజేషన్ అండ్ ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ (జీఎస్ఐసీసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన వారికి హైకోర్టు అడ్వొకేట్స్ అసోసియేషన్ (హెచ్‌సీఏఏ) హాల్‌లో గురువారం బహుమతుల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జస్టిస్ సుజోయ్‌పాల్ హాజరై మాట్లాడారు. మధ్యప్రదేశ్‌లో మహిళా న్యాయమూర్తుల సంఖ్య 50 శాతం దాటిందని, భవిష్యత్‌లో పురుషులకు రిజర్వేషన్ కోరాల్సిన పరిస్థితి వస్తుందేమో అని చమత్కరించారు. తెలంగాణలోనూ న్యాయమూర్తులుగా మహిళలు అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారని, అలాగే ఇతర రంగాల్లోనూ రాణించాలని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కాపాడుకున్నప్పుడే మానవాళికి సత్ఫలితాలు అందుతాయని అన్నారు. చెట్లు ఆక్సిజన్ ఇస్తేనే మనం బతుకుతున్నాం అని గురిస్తే వాటి ప్రాధాన్యం తెలుస్తుందని.. అలాగే మహిళల గొప్పతనం బోధపడితేనే ఇల్లు, సమాజం వర్ధిల్లుతుందని చెప్పారు. లింగ వివక్ష ఉందని అంగీకరించడం, వివక్షను గుర్తించడం, ఆ వివక్షను నిర్మూలించడం.. ఇది పాటిస్తే సమానత్వం సాధ్యమవుతుందని వ్యాఖ్యానించారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్. చిత్రంలో జస్టిస్ శ్రీదేవి, జస్టిస్ మాధవీదేవి, బార్ కౌన్సిల్ చైర్మన్ ఎ.నరసింహారెడ్డి, హెచ్‌సీఏఏ అధ్యక్షుడు జగన్

పక్షి ఒకే రెక్కతో ఎగరడం సాధ్యంకాదు

హైకోర్టులో లింగ సమానత్వంపై అవగాహన పెంచడం, ప్రోత్సహించడం, పక్షపాతం లేకుండా చూడటం, సమాన అవకాశాలు దక్కేలా చర్యలు చేపట్టడం, వేధింపులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవడం కోసం జీఎస్ఐసీసీని ఏర్పాటు చేసినట్లు ఆ కమిటీ చైర్‌పర్సన్ జస్టిస్ టీ.మాధవిదేవి చెప్పారు. 2023, జూన్‌లో ఏర్పాటైన ఈ కమిటీకి రెండు ఫిర్యాదులు మాత్రమే వచ్చాయని, వాటిని పరిష్కరించామని తెలిపారు. స్త్రీల పరిస్థితి మెరుగుపడకపోతే ప్రపంచ సంక్షేమం సాధ్యం కాదని స్వామి వివేకానంద చెప్పిన మాటలను గుర్తుచేశారు. పక్షి ఒకే రెక్కతో ఎగరడం సాధ్యంకాదనే విషయాన్ని గుర్తించాలని సూచించారు. చాలా మంది మహిళలు న్యాయం కంటే మౌనాన్ని ఎంచుకుంటారని.. పలు రకాల భయాలే అందుకు కారణమని పేర్కొన్నారు. అందుకే లింగ అవగాహన అవసరమని తెలిపారు. పురుషులు కూడా తమ చర్యల తీవ్రత, పరిణామాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. జస్టిస్ జువ్వాడి శ్రీదేవి మాట్లాడుతూ.. హైకోర్టులో సురక్షితమైన, అందరినీ కలుపుకుని, గౌరవప్రదమైన పని వాతావరణాన్ని పెంపొందించడంలో కమిటీ కీలక పాత్ర పోషించిందని ప్రశంసించారు. రాజ్యాంగ సంరక్షణ కోసం పనిచేస్తున్న న్యాయవ్యవస్థ లింగ సమానత్వాన్ని పెంపొందించడంలో ఇతర రంగాలకు ఆదర్శంగా ఉండాలని సూచించారు. కోవిడ్ తర్వాత వచ్చిన వర్క్‌ఫ్రం హోంలో భాగంగా డిజిటల్ వినియోగంలో సోషల్ మీడియా సాధనంగా వేధింపులు పెరిగాయని.. ఇవి కూడా పని ప్రదేశంలో వేధింపుల కిందకే వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ బి.విజయసేన్ రెడ్డి, జస్టిస్ జె.శ్రీనివాస్‌రావు, జస్టిస్ అనిల్ కుమార్ జూకంటి, రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ ఎ.నరసింహారెడ్డి, హెచ్‌సీఏఏ అధ్యక్షుడు జగన్ తదితరులు పాల్గొన్నారు.

మూల్యాంకనదారుల ఎంపికకు ప్రాతిపదిక ఏమిటి?

- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రశ్నించిన హైకోర్టు
- ఇతర రాష్ట్రాల వారికి ఇక్కడి చరిత్ర తెలుస్తుందా అని ప్రశ్న
- వివరాలు సమర్పించాలని ఆదేశం.. విచారణ నేటికి వాయిదా



సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వరంగ విద్యా సంస్థల్లో పనిచేసే వారిని ఏ ప్రాతిపదికన మూల్యాంకనదారులుగా ఎంపిక చేశారో చెప్పాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ)ను హైకోర్టు ఆదేశించింది. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు తెలంగాణ చరిత్రకు సంబంధించి మూల్యాంకనం ఎలా చేస్తారని ప్రశ్నించింది. దీనిపై వివరాలు సమర్పించాలని స్పష్టం చేస్తూ విచారణను నేటికి వాయిదా వేసింది. 2024 అక్టోబర్ 21 నుంచి 27 వరకు నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పత్రాల మూల్యాంకనంలో అవకతవకలు, అసమానతలు చోటుచేసుకున్నాయని... దీనిపై న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ సిద్దిపేట శివనగర్‌కు చెందిన కె.పర్వరాములుతోపాటు మరికొందరు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు గురువారం విచారణ కొనసాగించారు. టీజీపీఎస్సీ తరఫున సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. 'పరీక్ష రాసిన వారి సంఖ్యలో తేడాలు ఉన్నాయనే వాదన అసంబద్ధం. 21,110 మంది అభ్యర్థుల్లో 25 మంది స్పోర్ట్స్ కోటా మినహాయిస్తే 21,085 మంది ఉన్నారన్నారు. వారిలో తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మీడియం నుంచి వరుసగా 8,694, 12,381, 10 మంది పరీక్ష రాశారు. కోఠిలోని మహిళా కళాశాలలో టాయిలెట్లు లేని కారణంగానే పురుషులకు కేటాయించలేదు. యూపీఎస్సీ పరీక్షల సమయంలో మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయడంపై తీవ్ర ఆరోపణలు వచ్చిన విషయాన్ని గుర్తించాలి. మహిళలు అత్యధిక సంఖ్యలో అర్హత సాధించడం వెనక అక్రమాలేవీ జరగలేదు. కోఠి మహిళా కాలేజీ సెంటర్‌లో పరీక్షలు రాసిన మహిళా అభ్యర్థులు ఎంపికైన వారిలో 12 శాతం ఉన్నారనే వాదన తప్పు. ఆ ఎంపిక 5.4 శాతంలోపే. కంప్యూటర్ ప్రోగ్రాం ఆధారంగా పరీక్షా కేంద్రాల కేటాయింపు జరిగింది. అయితే దివ్యాంగులకు ఇబ్బంది ఉన్న కేంద్రాల నుంచి ఇతర కేంద్రాలకు మార్చాం' అని ఎస్. నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి ఏ ప్రాతిపదికన మూల్యాంకనదారులను ఎంపిక చేశారో చెప్పాలని కమిషన్‌ను ఆదేశిస్తూ విచారణను శుక్రవారానికి వాయిదా వేశారు.

నా సొంత నిర్ణయాలేవీ లేవు?

అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ పర్యవేక్షణలోనే ఫార్ములా ఈ-కారు రేస్


- ఆయన ఆదేశాల మేరకే చెల్లింపులు.. ఏసీబీ విచారణలో సీనియర్ ఐఏఎస్ అర్వింద్‌కుమార్
- అత్యవసర పరిస్థితుల్లో ఆర్థికశాఖ అనుమతులు తీసుకోలేదని వెల్లడి



సాక్షి, హైదరాబాద్ : ఫార్ములా ఈ-కారు రేస్ నిర్వహణకు సంబంధించిన తాను సొంతంగా తీసుకున్న నిర్ణయాలు ఏవీ లేవని, గత ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకే తాను నడుచుకున్నట్టు సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్ మరోమారు ఏసీబీ ఎదుట స్పష్టం చేసినట్టు తెలిసింది. ఈ-కారు రేస్‌కు సంబంధించిన అన్ని అగ్రిమెంట్స్ గత ప్రభుత్వంలో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ పర్యవేక్షణలోనే జరిగాయని, ఆయన ఆదేశాల మేరకే చెల్లింపులు జరిపామని ఆయన పేర్కొన్నట్టు సమాచారం. ఫార్ములా ఈ-కారు రేస్ కేసులో రెండో ముద్దాయిగా ఉన్న అర్వింద్‌కుమార్‌ను ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. ఇప్పటికే ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఒకసారి అర్వింద్‌కుమార్ స్టేట్‌మెంట్‌ను ఏసీబీ అధికారులు రికార్డు చేశారు. తాజాగా మరోసారి నోటీసులు జారీ చేయడంతో అర్వింద్‌కుమార్ గురువారం ఉదయం 11-30 గంటలకు బంజారాహిల్స్‌లోని ఏసీబీ ప్రధాన కార్యాలయానికి విచారణకు హాజరయ్యారు. ఈ కేసు దర్యాప్తు అధికారి, డీఎస్పీ మాజిద్ అలీ నేతృత్వంలోని అధికారుల బృందం అర్వింద్‌ను సాయంత్రం ఐదు గంటల వరకు ప్రశ్నించింది. మాజీమంత్రి కేటీఆర్ నుంచి గతనెల 16న రెండో దఫా విచారణలో భాగంగా సేకరించిన అంశాలు, గతంలో ఫార్ములా ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈఓ) ప్రతినిధుల నుంచి సేకరించిన అంశాల ఆధారంగానే అర్వింద్‌ను ప్రశ్నించారు. నగదు బదిలీ, నిబంధనల ఉల్లంఘనలపైనే ఏసీబీ అధికారులు ప్రశ్నించి..అర్వింద్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. 2023 ఫిబ్రవరి 11న జరిగిన ఫార్ములా ఈ-కారు రేస్ సీజన్ 9 కోసం రూ.12 కోట్లు చెల్లించడం, ఫార్ములా ఈ ఆపరేషన్స్, స్పాన్సర్ ఏస్ నెక్స్ట్‌జెన్ మధ్య తలెత్తిన చెల్లింపుల వివాదం నేపథ్యంలో ఏస్ నెక్స్ట్‌జెన్ సీజన్ 10 నిర్వహణ నుంచి తప్పుకోవడం, ఆ తర్వాత అప్పటి మున్సిపల్ మంత్రి ఆదేశాల మేరకు ఎంఏయూడీ, ఎఫ్ఈవో మధ్య 2023 అక్టోబర్ 10న ఏ విధంగా అగ్రిమెంట్ చేసుకున్నదీ ఏసీబీ అధికారులకు అర్వింద్ వివరించారు. ఎంఏయూడీ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా పరిమితులకు లోబడే తాను విధులు నిర్వర్తించినట్టు అర్వింద్ పేర్కొన్నారు. ఫార్ములా ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈవో) ప్రపోజల్స్ ఎవరు తీసుకొచ్చారనే కోణంలో విచారించారు. ఈ క్రమంలోనే మున్సిపల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్, ఎఫ్ఈవో, గ్రీన్‌కో సిస్టర్ సంస్థ ఏస్ నెక్స్ట్‌జెన్ మధ్య 2022 అక్టోబర్ 25న జరిగిన త్రైపాక్షిక ఒప్పందం గురించి అర్వింద్ వివరించినట్టు తెలిసింది. కాగా, సీజన్ 10 నిర్వహణ కోసం ఎఫ్ఈవో, హెచ్ఎండీఏ బోర్డు మీటింగ్ నిర్వహించినట్టు అర్వింద్ తెలిపారు. ఇదంతా మున్సిపల్, ఎంఏయూడీ శాఖ మంత్రి ఆమోదంతో జరిగిందని వెల్లడించారు. ఇందుకోసం ఆర్థికశాఖ, రాష్ట్ర బడ్జెట్ , ప్లాన్ హెడ్ ఆఫ్ అకౌంట్ నుంచి నిధులు తీసుకోనందున అత్యవసర పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తీసుకోలేదని వెల్లడించినట్టు తెలిసింది. ఈ క్రమంలోనే హెచ్ఎండీఏ బోర్డు అకౌంట్ నుంచే ఫార్ములా ఈ ఆపరేషన్స్‌కు రూ.45.71 చెల్లించినట్టు అర్వింద్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. దీంతోపాటు రూ.8 కోట్లు ఇన్‌కమ్ ట్యాక్స్ కూడా బోర్డు నిధుల నుంచే చెల్లించినట్టు పేర్కొన్నారు. గత విచారణ సందర్భంగా కూడా తాను అన్ని అంశాలపై స్పష్టత ఇచ్చినట్టు అర్వింద్ ఏసీబీ ఎదుట స్పష్టం చేసినట్టు తెలిసింది. రెండో దశలోనూ మిగిలిన అందరి నుంచి మరోమారు స్టేట్‌మెంట్లు రికార్డు చేసే అవకాశం ఉన్నట్టు ఏసీబీ వర్గాల ద్వారా తెలిసింది.

ఫన్‌టాస్టిక్ క్లిక్..

జంతువులూ కామెడీ చేస్తాయా? అలా చేస్తాయి కాబట్టే.. గత పదేళ్లుగా నికాన్ కామెడీ వైల్డ్ లైఫ్ అవార్డులను ఏటా ఇస్తున్నారు. అవి పెట్టే కొన్ని పోజులు.. నవ్వు పుట్టిస్తాయి. అలాంటి ఫొటోల్లో ఉత్తమమైనవి ఎంపిక చేసి పురస్కారాలను ప్రదానం చేస్తారు. ఈ ఏడాది వచ్చిన వేలాది ఎంట్రీల్లో కొన్ని ఇవీ..



ట్రీ చెయ్యి.. కమాన్..
ఆడ సింహాలు చెట్టెక్కడానికి ప్రయత్నిస్తున్న ఈ చిత్రాన్ని హైదరాబాద్‌కు చెందిన శ్రీవారి భార్గవ తీశారు.



భళి భళి భళిరా భళి.. సాహోరే బాహుబల్లి
ఇందాక ఏదో అన్నారుగా.. దమ్ముంటే.. ఇప్పుడు రండిరా అన్నట్లుగా గొడవకు బాహుబలిలాంటి తన ఫ్రెండ్‌ను తోడు తీసుకొచ్చినట్లు కనిపిస్తున్న ఈ బల్లి చిత్రాన్ని రాచెల్ అనే ఫొటోగ్రాఫర్ క్లిక్‌మనిపించారు.

కాల్పుల విరమణ ప్రకటించండి

- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ

సాక్షి ,హైదరాబాద్: తెలంగాణలో కాల్పుల విరమణను ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మావోయిస్టు కేంద్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈనెల 1న మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట విడుదలైన లేఖ గురువారం వెలుగులోకి వచ్చింది. మూడు పేజీల సుదీర్ఘ లేఖలో పలు అంశాలను అభయ్ ప్రస్తావించారు. కాల్పుల విరమణపై రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరికి కట్టుబడి ఉండటాన్ని స్వాగతిస్తున్నామని, అయితే తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇప్పటికీ కాల్పుల విరమణను ప్రకటించలేదని తెలిపారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించకుండా కేంద్ర ప్రభుత్వాన్ని, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాన్ని కాల్పుల విరమణ కోసం కోరడం నైతికంగా సరికాదు కాబట్టి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అధికారికంగా కాల్పుల విరమణ ప్రకటించాలని తాము కోరుతున్నట్టు లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించేలా చొరవ చేయాలని కోరుతున్నట్టు పేర్కొన్నారు. అదేవిధంగా మావోయిస్టులతో శాంతిచర్చలకు విముఖంగా ఉన్న మోదీ-షా ప్రభుత్వ వైఖరిని ఖండించాలని పిలుపునిచ్చారు.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No. 602/A, Rampur Village, Dharmasagar Mandal, Warangal dist - 506151, T.G, and Printed at Jagati Publications Limited,Survey No. 602/A, Rampur Village, Dharmasagar Mandal, Warangal dist - 506151.
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of News under the PRB Act) Phone No. 08711-223111, Fax No.08711- 223330, RNI Regn No. TEL TEL/2008/23806.